SUNRISE EDUCATIONAL HUB
ADILABAD
IIT - JEE / NEET
ADMISSIONS
CLOSING SOON
2025 - 26
Secure Your Spot. Time is running out!
ADDRESS: Near Nayara Petrol Pump, Dwaraka Nagar, Ravindra Nagar Colony, Adilabad
Contact NO. : 8309936686, 6281762501

www.jananinadam.com

Follow :

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను.
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 289 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | ఆది వారం 01-06- 2025 | పేజీలు : 8 | వెల : రూ.2.00



## కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

**కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లు**
**నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా**
**బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ**
**ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం**
**తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ**
**నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత**

హైదరాబాద్,మే31 : కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు.

2వ పేజీలో...



## రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

- పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి
- కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి
- తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,మే 31 : రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ- పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



2వ పేజీలో...

## అఖిల్ అక్కినేని పెళ్లి.. సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాన్ని అందించిన నాగార్జున దంపతులు

హైదరాబాద్,:టాలీవుడ్ స్టార్ ఫ్యామిలీలలో ఒకటైన అక్కినేని ఇంటా మరోసారి పెళ్లిబాజాలు మోగనున్నాయి. గతేడాది నాగార్జున పెద్ద కొడుకు నటుడు నాగచైతన్య-శోభితా పెళ్లి జరుగగా.. తాజాగా అతడి చిన్న కొడుకు అఖిల్ కూడా పెళ్లి చేసుకోబోతున్నాడు. ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్‌డ్జీ కుమార్తె జైనబ్‌తో అఖిల్ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. గత ఏడాది నవంబర్ 26న వీరి నిశ్చితార్థం జరగగా.. జూన్ 6న పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.


## కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

- వారితో ప్రజలకు ఏం ఉపయోగం
- కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం
- సైన్యం ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న సిఎం రేవంత్
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



2వ పేజీలో...

కరీంనగర్,మే 31 : భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ (అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా-భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్-భారాస మాత్రమే కలిసి పనిచేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఈ అంశంపైచర్చించడం కూడా సరికాదన్నారు. కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఅర్ఎస్, బిజేపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజేపి తో కలవాలని చూసినప్పడే దగ్గరికి రానివ్వలేదు..



2వ పేజీలో...


## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

**అధ:పాతాళానికి వెళ్తున్న గురుకులాలు**
**ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష**
**బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు**



## దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు ఏడు మరణాలు నమోదు

న్యూఢిల్లీ,మే 31: దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు రాష్ట్రాల్లోనే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళలో 1,147 పాజిటీ-వ్ కేసులు నమోదు కాగా.. మహారాష్ట్రలో 424, ఢిల్లీలో 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే..ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.



2వ పేజీలో...

## తెలంగాణ గుండె పై గులాబీ కుంపటి..!

హైదరాబాద్,: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణ ఎప్పుడూ ఇంతగా దోపిడీకి గురికాలేదు. ఉమ్మడి ఎపిని పాలించిన నేతలు ఎప్పుడూ ఇంతగా అడ్డంగా తెలంగాణను దోచుకోలేదు. అలాగే రాష్ట్రం అప్పులపాలు కాలేదు. ఒక్క కుటుంబం గుప్పిట్లోనే అధికారం ఉండిపోలేదు. ప్రజల ధనమానప్రాణాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో దగాపడ్డది. దోపిడీకి గురయ్యింది. ఇది ముమ్మాటికీ నిజం. కళ్లకు కనిపిస్తున్న నిజం. తెలంగాణ కోసం రోడ్డున పడ్డ ఎందరో మోసపోయారు. ఓ కుటుంబ తెలంగాణను అప్పులపాటు చేసి, తమ బతుకుల బాగుచేసుకుని దర్జాగా వెలుగు తోంది. ఇంతగా డబ్బులు ఎక్కడివి. తెలంగాణను దోచుకున్నారని బిజెపి అంటోంది. కాంగ్రెస్ అంటోంది. కానీ దోపిడీని రుజువు చేసి ఆ కుటుంబ ఆస్తులను జప్తు చేసే కార్యక్రమం మాత్రం జరగడం లేదు. కాళేశ్వరం కెసిర్‌కు ఎటిఎం లాగా మారిందని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ఆరోపించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. అంటే రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే. పరస్పరం దూషించుకుంటాయే తప్ప తప్పులు చేసిన వారిని దోషిగా నిలబెట్టలేరు. కెసిఆర్ కుటుంబం ఉద్యమకారులకు ద్రోహం చేసింది. ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాలను మోసం చేసింది. అప్పులు చేసి ప్రజలను కూడా దగా చేసింది. ఇంతగా తెలంగాణను దోపిడీ



## రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

- సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి
- ఆపరేషన్ సిందూర్‌ను ఎప్పుడూ తప్పుపట్టలేదు
- రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,మే 31 : చైనా ,పాకిస్థాన్‌తో ముప్ప నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరే షన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. శనివారం ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహాన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు.

# తెలంగాణ గుండెపై గులాబీ కుంపటి..!

**మొదటిపేజీ తరువాయి...**

ఇప్పుడు ఆ పార్టీలో అధికారం కోసం లేదా పెత్తనం కోసం జరుగుతున్న పోరాటమే కవిత తిరుగుబాటు తప్ప మరోటి కాదు. ఇది ఏమాత్రం ప్రజలకు సంబంధం లేనిది. ఇకపోతే సొంత ఇల్లునే చక్కబెట్టుకోలేని కెసిఆర్ గత పదేళ్లుగా తెలంగాణను ఎలా పాలించారో తెలుసు కోవచ్చు. ఆయన ఓ అసమర్థ నేత అని అప్పుడూ.. ఇప్పుడూ రుజువు అవుతోంది. సిఎంగా కెసిఆర్ ప్రజలను ఎందుకు కలవాలని, తండ్రిని ఇంట్లోనే మూలన కూర్చుండబెట్టిన కెటిఆర్ పెత్తనం చేసేందుకు చేసిన ప్రయత్నాలే ఇప్పుడు పంచాయితీకి కారణమని భావించాలి. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ గుప్పిట్లో పెట్టుకున్న కారణంగానే సహించలేక సోదరి కవిత తిరుగబాటు ప్రకటించింది. ఇక్కడ తనకూ కొంత పెత్తనం దక్కక పోవడంతో పాటు, ఉమ్మడి ఆస్తుల విషయంలోనూ పంచాయితీ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎన్నికల్లో అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రాకుండా, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కెసిఆర్ చేసిన తప్పిదం వల్ల కెటిఆర్ చెలరేగి పోతున్నారు. ఇప్పుడు ఆయన కెసిఆర్ నాయకత్వాన్ని సవాల్ చేసే విధంగా తనకు అనుకూలంగా కోటరీని మలచుకున్నారు. పార్టీని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. హరీష్ రావును దూరం పెట్టారు. ఇదో రకంగా కెసిఆర్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని కవిత ఇప్పుడు చెప్పడం కాదు..ఎప్పుడో జరిగింది. బిఆర్ఎస్ కోసమే ఎంపి ఎన్నికల్లో సైలెంట్ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కేసుల భయంతోనే ఇదంతా చేస్తున్నారని ప్రజలు ఎప్పుడో గమనించారు. లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయిన కవిత ఇప్పుడు నీతులు మాట్లాడితే ప్రజలు నమ్మరు. ఈ కుటుంబంలో




అందరూ అవినీతిపరులే అనడానికి ఎలాంటి సందేహం అక్కర్లేదు. తమ కులం వారికే పదవులు కట్టబెట్టడం, తెలంగాణతో సంబంధం లేని వారికి అధికారాలు కట్టబెట్టడం,కాంట్రాక్టులు కట్టబెట్టడం, తెలంగాణ పోరాటం చేసిన వారిని దూరం పెట్టడం అన్నీ ఓ క్రమపద్ధతిలో తమ దోపిడీకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలే అని చెప్పకతప్పదు. జయశంకర్ సార్ నుంచి కోదండరామ్ సార్ వరకు అందరూ దగాపడ్డవారే. ఎందుకంటే బిఆర్ఎస్ అన్నది కేవలం ముగ్గురు వ్యక్తుల ఆధిపత్యంలో నడిచింది. కెసిఆర్, కెటిఆర్, కవితలే దానికి బాస్‌లు. మిగీ ఎవరున్నా వారంతా పైకి కనిపించే డమ్మీలే. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడిచిన వారికి కటుఉంబంలో కూడా వెన్నుపోట్లు పొడవడానికి వెరవరని కవిత వ్యాఖ్యలే చెబుతున్నాయి. తెలంగాణను అడ్డంగా నిలువునా దోచుకున్న తరవాత ఇప్పుడు కవిత సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానని అంటే నమ్మడానికి తెలగాణ ప్రజలు సిద్దంగా లేరని గుర్తించడం మంచిది. దోచుకుంది చాలు. ఇక సొంత రాజకీయాలు తేల్చుకుని తెలంగాణను ప్రశాంతంగా బతకనీయాలి. ఎందుకంటే కెసిఆర్ కుటుంబం చేసిన అప్పుల కారణంగా తెలంగాణ వందేళ్లు వెనక్కి పోయింది. బంగారు తెలంగాణ అంటూ కెసిఆర్ తన కుటుంబాన్ని 24 క్యారట్ల గోల్డ్‌గా మార్చుకున్నారు. ఈ క్రమంలో తాజా ఎపిసోడ్ అన్నది కేవలం అధికారం కోసం రాజకుటుంబంలోజరిగే పోరాటం లాంటిదే. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు వారు తెగగబడతారని కూడా అనుకోవాలి. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారు. అందులో కవిత పాత్ర కూడా ఉంది. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్. అలాంటి కెసిఆర్ తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించుకోవాల్సిన సమయమిది. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని రుజువు అయ్యింది. కాళేశ్వరం లాంటి పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. తేల్చేసారు. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకోవడానికి వెనకాడరని కవిత రుజువు చేశారు. అందుకే కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నది నూటికినూరుపాళ్లు నిజం. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. అధికారం కోసం మాత్రమే వీరు రాజకీయం చేస్తున్నారు.కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని తేలింది. కాంగ్రెస్ విఫలం అయితే...ప్రజలు మరో ప్రత్యామ్నాయం చూసుకుంటారే తప్ప కెసిఆర్‌ను, ఆయన కుటుబాన్ని మాత్రం ఇక నమ్మరు.

# కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

**మొదటిపేజీ తరువాయి...**

కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఅర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఅర్ఎస్ అడ్డుకున్నా బిజేపి ప్రస్థానం అగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజేపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల అర్ట్ ప్రోడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటిఆర్, సంతోష్ , హరిష్ రావులు చార్ పత్తా అయితే కెసిఅర్ జోకర్ అని ఎద్దేవా చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుందని బండి సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీ-లని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పోయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపోందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు..వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్,మే 31 :ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కామ్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు అధ:పాతాళానికి వెళ్తున్నాయని ఆక్షేపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తన అనుచరులకు ఇచ్చే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చాలామంది పేద పిల్లలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. అందరికంటే పెద్ద మాదిగ,పెద్ద మాల తానే అని రేవంత్ రెడ్డి అంటారని.. కానీ పేద పిల్లలు టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎలా చెప్పిస్తారని ప్రశ్నించారు. ఎస్సీలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని మాజీ సీఎం కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తల్లిదండ్రులను కూర్చోబెట్టి మాట్లాడలేని అధికారులను సాంఘిక సంక్షేమ శాఖలో ఎందుకు నియమించారని ప్రశ్నించారు. గురుకుల విద్యార్థిని ఆగసార నందినికి గోల్డ్ మెడల్ వస్తే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు నగదు ప్రోత్సాహం ఇవ్వరని నిలదీశారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాల సిబ్బందిని తొలగిస్తున్నారని చెప్పుకొచ్చారు. గౌలిదొడ్డిలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులను బయటకు పంపాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలం గురుకుల బాట చేపడితే తమను లోపలికి రానివ్వలేదని మండిపడ్డారు. ఇదేనా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతిలో పట్టు-కుని చెబుతున్న రాజ్యాంగ నీతి అని ప్రశ్నించారు. సంపన్న వర్గాల పిల్లలకు ఒక రూల్ పేద పిల్లలకు ఒక రూలా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎస్సీలకు బాయ్స్, గర్ల్స్‌కు ఒకే చోట తరగతులు ఉండకూడదని ప్రభుత్వం అంటోందని.. అమ్మాయిలకు భువనగిరిలో సైనిక స్కూల్ ఏర్పాటు-చేస్తే దాన్ని ఎందుకు మూసివేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 30 గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలను కేసీఆర్ ఏర్పాటు- చేశారని గుర్తుచేశారు. ఈ రోజు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదని అన్నారు. గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలు మూతపడే విధంగా రేవంత్ రెడ్డి, అలుగు వర్షిని కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురుకుల భవనాలు కట్టడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలం ఇచ్చిందని గుర్తుచేశారు. గురుకుల ఇంటర్ కాలేజీల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే ప్రభుత్వం ఎందుకు సప్లమెంటరీ ఫీజు కట్టలేదని ప్రశ్నించారు. గురుకులాల విద్యార్థులు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ దగ్గరకు వెళ్తే ఆయన ఏం చేయలేకపోయారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. గురుకులాల అసిస్టెంట్ కేర్ టేకర్స్‌ను అలుగు వర్షిని తొలగించారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో గురుకులాల్లో సమ్మర్ క్యాంపులు పెట్టారని.. రేవంత్‌రెడ్డి పాలనలో సమ్మర్ క్యాంపులను రద్దు చేశారని ధ్వజమెత్తారు. అందాల పోటీ-లకు వచ్చిన వారికి 30 తులాల బంగారం ఇవ్వడానికి రేవంత్ ప్రభుత్వానికి బడ్జెట్ వస్తుంది.. కానీ పేద పిల్లల చదువుకు మాత్రం బడ్జెట్ లేదా అని నిలదీశారు. గురుకులాల్లో ఔట్ సోర్సింగ్, పార్ట్ -టైమ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, ఎస్సీ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని ఎందుకు నిలదీయడం లేదని అడిగారు. కాంగ్రెస్‌లోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు బానిస బతుకులు ఎందుకు బతుకుతున్నారని ప్రశ్నించారు. పేద ప్రజలపై బాధ్యత లేని అధికారులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గురుకులాలు రాష్ట్రంలో ప్రమాదంలో ఉన్నాయని హెచ్చరించారు. గురుకులాలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్రంలో ఉందని చెప్పారు. టాయిలెట్లను విద్యార్థులు కడగాలని ఆదేశాలు ఇచ్చిన అలుగు వర్షినిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలుగు వర్షినిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

### కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

**నిరసనగా 4న జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద ధర్నా**

హైదరాబాద్,మే 31 :ఇటీవల ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖ బహిర్గతం అయినప్పటి నుంచి రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో రాజకీయ వ్యవహారం హీటెక్కుతోంది. ఈ నేపథ్యంలో కవిత మరో సంచలన నిర్ణయం తీసుకుంది. కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులకు నిరసనగా 4న ఇందిరాపార్క్ వద్ద జాగృతి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ఓపెనింగ్ కు రెడీ అయ్యింది. ఇందిరా పార్క్ వద్ద పనిచేస్తున్న తెలంగాణ జాగృతి కార్యాలయం మూసివేయనున్నారు. దీనిని బంజారాహిల్స్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన నివాసం పక్కన ఉన్న భవనంలో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయంలోకి మార్చనున్నారు. దీనికి సంబంధించిన పూజ ఏర్పాట్లు- చేస్తున్నారు. పూజ అనంతరం ఎమ్మెల్సీ కవిత తెలంగాణ జాగృతి తరఫున కేసీఆర్ కి కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడంపై.. జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నా పై.. కొత్త కార్యాలయంలో మాట్లాడనున్నారు. కేసీఆర్ కు మద్దతుగా తెలంగాణ జాగృతి తరఫున కవిత పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు.

# రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

**మొదటిపేజీ తరువాయి...**

ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకుసంబంధించి పూర్తిస్థాయిబడ్జెట్‌అంచనాలతో ప్రణా ళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండ లంఎంకేపల్లిలో ఏర్పాటు-చేయనున్న గోశాలకుసంబంధించిపలు డిజైన్లను ఈ సంద్భంగాసీఎం పరిశీలించారు.షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లో గా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశు పోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజులక్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి.కోడెల సంరక్షణకోసం11 షెడ్లను ఏర్పా టు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలుఉన్నట్లు తెలుస్తోంది.అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించిఅధికారులు సరైనసమాధానాలుచెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అఖిల్ అక్కినేని పెళ్లి.. సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాన్ని అందించిన నాగార్జున దంపతులు

**మొదటిపేజీ తరువాయి...**

ఇదిలావుంటే తాజాగా అఖిల్ వెడ్డింగ్ కార్డుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశాడు నాగార్జున.శనివారం ఉదయం ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన నాగార్జున, అమల దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అఖిల్ వివాహ శుభలేఖను ఆయనకు అందించారు. ఈ సందర్భంగా నాగార్జున దంపతులు సీఎం రేవంత్ రెడ్డితో కాసేపు ముచ్చటించారు. అఖిల్ వివాహ ఏర్పాట్లు, సినీ విశేషాలపై సంభాషించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జున దంపతులను ఆప్యాయంగా పలకరించి, అఖిల్‌కు పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. అక్కినేని కుటుంబం నుండి సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన అఖిల్ 'సిసింద్రీ' (1994) చిత్రంతో బాలనటుడిగా వెండితెరపై కనిపించారు. ఆ తర్వాత 'అఖిల్' (2015) సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత హలో, మిస్టర్ మజ్ను, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఏజెంట్ వంటి చిత్రాల్లో నటించిన కూడా ఇప్పటివరకు కెరీర్‌లో ఒక్క హిట్టు కూడా నమోదు చేయలేదు ఈ కుర్ర హీరో. ప్రస్తుతం అఖిల్ 'లెనిన్' అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాకు కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తుండగా, శ్రీలీల కథానాయికగా నటిస్తోంది.

# రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

**మొదటిపేజీ తరువాయి...**

కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను స్లపై చేయడంలో హెచ్ఏఎల్ ఆలస్యం చేస్తోందని.. అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరేషన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పో యిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

**మొదటిపేజీ తరువాయి...**

జాగృతి సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయిందని, ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చామని, ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తామని అన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి-కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్



సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా ఫులే, సావిత్రిబాయి ఫులే విగ్రహాలతో పాటు- అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు- చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు అమరవీరులకు రేవంత్ నివాళులర్పించాలి. నివాళులర్పించని వారికి కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉద్యమకారులపైకి గన్ తీసుకెళ్లిన వాళు .. ప్రస్తుతం రాష్ట్రానికి సీఎం అయ్యారు. తెలంగాణ పథకాలకు తెలంగాణ వారి పేర్లే పెట్టాలి. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి.. రాజీవ్ యువవికాసం అని కాదు. వేరే రాష్ట్రం తెలంగాణ నీళ్లు తీసుకెళ్తుంటే మాట్లాడలేని పరిస్థితి రేవంత్‌ది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదు. గోదావరి నీళ్లు శాశ్వతంగా దూరం కాబోతున్నాయి. ఏపీ ప్రయోజనాల కోసమే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పిడికిలి బిగిస్తేనే తెలంగాణ వచ్చింది. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ.. జూన్ 4న ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా చేపడుతున్నాం. గోదావరి జలాల్లో వాటా కాపాడకపోతే.. తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్రం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని, లేకుంటే రైలురోకోలాంటికార్యక్రమాకలు వెనకాడమని అన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేల చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 31:** ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఫలాలు అర్హత గల ప్రతి ఒక్కరికి అందేలా అధికార యంత్రాంగం. సమిష్టిగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, రాజర్షి షా, అభిలాష అభినవ్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, శాసనమండలి సభ్యులు మల్క కొమురయ్య, దండే విఠల్, మంచిర్యాల, బెల్లంపల్లి, ముథోల్ నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి లతో కలిసి ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు, రెవెన్యూ, వ్యవసాయ, గృహ నిర్మాణ శాఖల అధికారులతో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, యాసంగి వరి ధాన్యం సేకరణ, ఖరీఫ్ సాగు సన్నద్ధం అంశాలపై సమీక్ష సమావేశం. నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. యాసంగి వరి ధాన్యం సేకరణ కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం సేకరించడం జరుగుతుందని, ధాన్యం సేకరణ ప్రక్రియ చివరి దశకు చేరుతుందని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపాడు. భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్. ఓ. ఆర్. చట్టం- 2025లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేసి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత సమస్యలను జూన్ 2వ తేదీలోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో జిల్లాకు ఒక మండలం చొప్పున ఎంపిక చేసి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ధరణి స్థానంలో తీసుకువచ్చిన భూ భారతి చట్టం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. రైతులు తమ భూములను స్వేచ్ఛగా సాగు చేసుకునేలా ఎలాంటి వివాదాలు లేకుండా భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అత్యంత పేదవారికి జాబితాలో చోటు కల్పించడం జరుగుతుందని, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పి.వి.టి.జి.లు, ఇతర ఆదివాసీలకు 5 వేల ఇందిరమ్మ ఇండ్లు. ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్-2025 సాగుకు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, నైరుతి రుతుపవనాలు వస్తున్నందున విత్తనాలు, ఎరువులు అవసరమైన మేరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అధిక ధరలకు విక్రయిస్తూ, కృత్రిమ కొరత సృష్టించే వారిపై, నకిలీ / నిషేధిత విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రకృతి వైపరీత్య నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని, నీటిపారుదల, వైద్య-ఆరోగ్య, వ్యవసాయ శాఖలు, సంబంధిత శాఖలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని చేపట్టిన కార్యక్రమాలపై కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. జూన్ 12న విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న దృష్టా పాఠశాలలు, వసతిగఅహాలు సిద్ధం చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి కౌమార దశ పిల్లల కొరకు పౌష్టికాహారం కొరకు చిక్కీలను ఇవ్వడం జరుగుతుందని, అంగన్వాడీ టీచర్లకు 2 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెన్ఫిట్స్, వేసవి సెలవులు ఇవ్వడం జరుగుతుందని, జీతాల పెంపుదల అంశంపై ప్రభుత్వం ఆలోచిస్తుందని, 35 వేల 700 అంగన్వాడీ కేంద్రాలను ప్రి-ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, 50 రకాల ఆట వస్తువులు అందించడం జరిగిందని, టీచర్లు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించి దేశంలోనే రాష్ట్రం ముందంజలో ఉండేలా కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీన ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025లో భాగంగా పైలెట్ మండలంగా జిల్లాలోని భీమారం మండలం ఎంపిక చేయడం జరిగిందని, ఈ క్రమంలో భీమారం మండలంలోని 12. గ్రామపంచాయతీలలో 28 మంది సిబ్బందితో 4 బఅందాలను నియమించి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని. తెలిపారు. ఒక ప్రత్యేక సర్వే బృందంతో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం: జరుగుతుందని తెలిపారు. 2 వేల 148 దరఖాస్తులు రాగా వేయి 10 సాదాబైనమాపై అందాయని, న్యాయస్థానంలో కేసులు కొనసాగుతున్నందున తీర్పు అనంతరం పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన 1 వేయి 138 దరఖాస్తులలో 741 ఇప్పటి వరకు పరిష్కరించడం జరిగిందని, మిగిలిన వాటిని జూన్ 5వ తేదీ లోగా పరిష్కరిస్తామని తెలిపారు. మిగిలిన మండలాలలో జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు మండలానికి 2 బృందాల చొప్పున ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు, ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో 2 వేల ఇండ్లు మంజూరు కాగా 991 ఇండ్లు గ్రౌండ్ ప్రక్రియ పూర్తయ్యాయని, నిర్మాణ దశను బట్టి బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం ఈ సమయానికి 1 లక్షా 35 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేయగా ఈసారి 1 లక్షా 77 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. గతంలో పోల్చితే ఈసారి 1.5 / 2 రెట్లు అధికంగా కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరిలో ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో నకిలీ / నిషేధిత విత్తనాలు, ఎరువుల రవాణా, విక్రయంపై చర్యలు చేపట్టామని, ఇప్పటి వరకు 34 మందిని అరెస్టు కాగా 871 కిలోల నకిలీ / నిషేధిత విత్తనాలను స్వాధీనపర్చుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా సరిహద్దులో అంతర్గత చెకోపోస్టులను ఏర్పాటు చేసి విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కిశోర బాలికల కొరకు ఇందిరమ్మ అమృతం పథకం క్రింద పల్లీలు, చిరుధాన్యాలతో తయారుచేసిన చిక్కీల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, పంచాయతీరాజ్, గృహ నిర్మాణ, పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖల అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ఐఎన్టియుసి ఆధ్వర్యంలో రిటైర్డ్ కార్మికులకు సన్మానం.



కమాన్ పూర్ మే 31: సింగరేణి సంస్థ ఓసిపి వన్ వద్ద ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో పలువురు రిటైర్డ్ అవుతున్న కార్మికులను శనివారం సన్మానించారు. ఆర్జీ3ఓసి1 ఆపరేషన్స్ సైట్ ఆఫీసు ఆవరణలో పదవీవిరమణ పొందుతున్న అక్కలదేవి కాళిదాసు, ఎలక్ట్రిషన్ (ఓసిపీస్), ఉత్తమ సేవలు అందించి, యాజమాన్యంచే ప్రశంసించబడిన ఒడ్నాల నరేష్ కుమార్ ఈపీ ఆపరేటర్, మోతుకూరి సాంబయ్య, హెడ్ ఓవర్ మెన్ ను ఐఎన్టియుసి యూనియన్ పక్షాన కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో చేనేత కండువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. యాజమాన్యం ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో గని ప్రాజెక్టు అధికారి జే రాజశేఖర్, మేనేజర్ డి రమేష్, రక్షణాధికారి ఏ కోటయ్య, అధికారులు మోహన్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, ఏఐటియూసి గని పిట్ కార్యదర్శి డి టి రావు, ఐఎన్టియూసి నాయకులు కొలిపాక సారయ్య, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జక్కుల చంద్రయ్య, గంధం శ్రీనివాస్, నాగరాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు సేవించడం ఆరోగ్యానికి హానికరం



కమాన్ పూర్ (రామగిరి)మే 31. పొగాకు సేవిం చడంతో ఆరోగ్యం హానికరంగా మారుతుందని రామగిరి మండలం బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ముస్త్యాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సబ్ సెంటర్ ఎమ్ ఎల్ హెచ్ పి రూప అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం లో భాగంగా గ్రామంలో ర్యాలీని వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీ ఆయా గ్రామాల్లో పురవీధుల తిరుగుతూ పొగాకు నిషేధించాలని కోరారు. ఈ సందర్భంగా రూపం మాట్లాడు తూ పొగాకు ద్వారా క్యాన్సర్ టీబి వస్తుందని నేడు యువత పొగాకు సేవించి పెడదారిన పడుతున్నారని వారిని నివారించే బాధ్యత వారి తల్లిదండ్రులపై ఉందని పేర్కొన్నారు. పొగాకు ద్వారా ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని స్పష్టం చేశారు. యువత పొగాకు జోలికి పోకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కే .శోభ జె .స్వరూప కే రాజేశ్వరి ఎస్ నీల కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల కోసం “మహా ప్రస్థానం



**రాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణ అబివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 31**: జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో నిర్మించిన మహాప్రస్థానం (వైకుంతధామం) నిరుపేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల మహాప్రస్థానం ను మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, రాజర్షి షా, అభిలాష అభినవ్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలో నిర్మించిన మహాప్రస్థానం రాష్ట్రంలోనే అత్యున్నతంగా ఉందని, ప్రజల కొరకు నిర్మించిన మహాప్రస్థానంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

# పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలి

**పలు గ్రామపంచాయతీలో పర్యటించిన.**

**జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి31:** శనివారం మండలంలోని కొఠారి, రింగన్ ఘాట్, సుర్దాపూర్, సాకడ, సాంగ్వి, డైరీ గ్రామపంచాయతీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం కలవకుండా చూడాలన్నారు. నిలవ ఉండే ట్యాంకులను పరిశుభ్రపరచాలన్నారు. 31 గ్రామ పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన నర్సరీలో పెంచుతున్న మొక్కలను వన మహోత్సవానికి సిద్ధంగా ఉంచాలన్నారు. గ్రామాల్లో మురికి కాలువల పూడికతీత పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. కాలువల పూడికతీయులకు సంబంధించిన వ్యర్థాలను తొలగించడంలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. చేతిపంపుల చుట్టూ , మురికి కాలువల నీరు నిల్వ లేకుండా దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎంపీడీవో అంజత్ పాషా, పంచాయతీ కార్యదర్శులు, శ్వేత, ఈశ్వర్,సతీష్ రావు, తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది: ఎమ్మెల్యే గండ్ర



జయశంకర్ భూపాలపల్లి ప్రతినిదిమే 31: రైతు సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు ఆధునిక వ్యవసాయ విధానంలో ఉత్పత్తి పెంచుకొని ఆదాయం పొందాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల మార్పిడి చేసి అత్యధిక దిగుబడులు పొందాలని సూదించారు. భూసారాన్ని కాపాడటం కొరకు సేంద్రీయు పద్ధతిలో లాభసాటి వ్యవసాయాన్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు వురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం..



ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మే 31: కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు తెలిసిన వారితో పొగాకు వాడటం మాన్పించాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం కోర్టు ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేశారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పొగాకు వాడటం వలన కాన్సర్ బారిన పడుతారని, మెదడు, గుండె మరియు ఊపితిత్తులకు చాలా ప్రమాదం అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో గిరిజన విద్యకు సర్కారు పెద్దపీట..!

**విద్యతోనే ఆదివాసీల జీవితాలు మారుతాయి**
**విద్యారంగానికి కొత్త పుంతలు**
**ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్**



**జననినాదం,ఉట్నూర్ 31:** ఆదివాసీల జీవితాల్లో మార్పు రావాలంటే అది కేవలం నాణ్యమైన విద్యతోనే సాధ్యమవుతుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం ఒడిశా రాష్ట్రంలోని కియేంఝర్ పట్టణ కేంద్రంలో గోండు సంస్కృతిక సమాజ్ ఆధ్వర్యంలో విద్య దాని ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అందిస్తున్న విద్యా సదుపాయాలను వివరించారు. రాష్ట్రంలో విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి సబ్బండ వర్గాలకు గుణాత్మక విద్యను అందించేందుకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులను తరగతి గదులకు పరిమితం చేసే విధంగా అమలు చేస్తున్న విద్య విధానాన్ని ఆయన వివరించారు. ముఖ్యంగా ఆదివాసి ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ విద్యార్థిని,విద్యార్థులకు విద్య భోజన వసతి సౌకర్యాలు కల్పించడంతోపాటు ఆశ్రమ పాఠశాలలో చదువుకొనే విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య విషయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య పథకాలు ఆదివాసీ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో ఆదివాసుల్లో అక్షరాస్యత శాతం మెరుగుపడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ...నాణ్యమైన ప్రమాణాలతో కూడిన గుణాత్మకమైన విద్యను అందిస్తుందని తెలిపారు. 2014 నుండి నేటి వరకు రాష్ట్రంలో గిరిజనుల కోసం ఆశ్రమ,గురుకులాలు, టిడబ్ల్యూఎస్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు సైనిక్ స్కూల్లను అందులో ఆధునాతన సైన్స్ ల్యాబ్ లు, లైబ్రరీ లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నారని, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోనీ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, ఆదివాసీ యువత ఉన్నత చదువులు చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించి సమాజ హితం కోసం పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎస్.జే అనంత్, దయారాం సెక్రటరీ (ఏఎస్పిఆర్ఈ) ఇండియా, మాజీ ఐఏఎస్ డిజీ నీతి అయోగ్, డా.బి శేఖర్, గోండు సంస్కృతిక సమాజ్ ఒడిశా రాష్ట్ర అధ్యక్షుడు ఖాగేశ్వర్ నాయక్ మాజీ (ఐఎన్ఎఫ్),మాజీ ఐఎఎస్ సదానంద్, ఉపాధ్యక్షుడు పూర్ణచందర్,ప్రధాన కార్యదర్శి జోగేంద్ర నాయక్, సంయుక్త కార్యదర్శి అర్జున్ చరణ్ నాయక్,ప్రముఖులు, విద్యావేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మే 31: రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గణపురం మండలం బుర్రకాయల గూడెంలోని ధనలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి పరిశీలించారు. మొదటగా లక్ష్మారెడ్డిపల్లెలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యపు తేమ శాతాన్ని పరిశీలించి నిర్దేశిత శాతం తేమ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. గణపురం మండలం బుర్రకాయలగూడం వద్ద ధనలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్ ని పరిశీలించి మిల్లర్ తో మాట్లాడారు.రైతులకు ఇబ్బందులు కలకుండా వాహనాల ద్వారా వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే దిగుమతి చేసుకోవాలని, అందుకు తగినంత మంది హమాలీలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. తేమ శాతాన్ని పరిశీలించాలని రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రతి రైస్ మిల్లు వద్ద రెవెన్యూ శాఖ అధికారులు ఏర్పాటు చేసి దాన్యం వాహనాలు రోజుల తరబడి ఉంచొద్దని తక్షణమే దిగుమతి అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.శుక్రవారం వరకు 12,319 మంది రైతుల నుండి 74,425 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. గత సంవత్సరం ఈ సీజన్ లో 43,990 మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగిందని గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. దాన్యం కొనుగోలు విలువ 172.66 కోట్లు కాగా ఇప్పటి వరకు 79.68 కోట్లు చెల్లింపులు జరిగాయని అన్నారు. గత సంవత్సరం ఈ సీజన్ నాటికి కొనుగోలు చేసిన దానికంటే ఈ సీజన్ లో 30435 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగుల చలో హైదరాబాద్ ను అడ్డుకున్న పోలీసులు

**-ముందస్తుగా వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకుల అరెస్ట్**



మంథని ప్రతినిధి, మే 31: 317 జీవో కు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని మంథని పోలీసులు అడ్డుకొని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులను శనివారం ముందస్తుగా అరెస్టులు చేశారు. అనంతరం వారి వ్యక్తిగత హామీ మీద వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఉద్యోగుల 317 జీవో పెండింగ్ సమస్యలపై ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిరబెట్టుకోవాలని, 317 జీవో కు సంబందించిన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ముందస్తుగా అరెస్టు అయినవారిలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం- ఎస్ టి యు రాష్ట్ర నాయకులు ఒడ్నాల సహేందర్, టి ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు బహూత్ కిషోర్, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు ఎర్రం రమేష్ డిటిఎఫ్ నాయకుడు లోకే రాజ్ పవన్,ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు.

# టీడీపీలో కోవర్టులు ఎవరు..?

విజయవాడ, మే 31,: టీడీపీ. అది కరుడుగట్టిన పసుపు కార్యకర్తల సమూహం. ఎన్టీఆర్ నుంచి ఇప్పుడు చంద్రబాబు, లోకేశ్ వరకు అందరి అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఉంటారు. అదంతా కరుడు గట్టిన బ్యాచ్. పవర్‌లో ఉన్నా లేకున్నా పార్టీ కోసమే పని చేసే వాళ్లుంటారు. అలాంటప్పుడు టీడీపీలో కోవర్టులు ఎవరు అన్నది హాట్ టాపిక్ అవుతోంది. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు చేసిన కామెంట్స్ పొలిటికల్ సెన్సేషన్ అవుతున్నాయి. టీడీపీలో వైసీపీ కోవర్టులు ఉన్నారన్న బాబు..తమతో ఉంటూ వాళ్ల శత్రువులను ఎలిమినేట్ చేస్తున్నారని ఫైరవుతున్నారు చంద్రబాబు. కోవర్టులను టీడీపీలోకి పంపి ఆ కోవర్టుల ద్వారా మీ ఎజెండా అమలు చేయాల నుకుంటే అది సాధ్యం కాదంటూ స్ట్రేయిట్ ఫార్మార్డ్‌గా వార్నింగ్ ఇచ్చారు.మహానాడు వేదికగా సీఎం చంద్రబాబు చేసిన సంచలన వ్యాఖ్యలపై అటు టీడీపీలో, ఇటువైసీపీలోచర్చనీయాంశం అయ్యాయి. ఎవరైనా పదవి కోసం వస్తారు. ఆస్తులు కాపాడుకోవడం వస్తారు. అధికార పార్టీలో ఉండాలన్న ఆశతో జంపింగ్ చేస్తారు. కానీ పగ కోసం పార్టీ మారడం కొత్త ట్రెండా అన్న డిస్కస్ జరుగుతోంది. చంద్రబాబు చెప్పింది కాస్త పొలిటికల్ క్రైమ్ థ్రిల్లర్ మూవీలాగే అనిపించినా.. ఏపీలో ఇప్పుడేది సీన్ నడుస్తోందట. అందుకే కోవర్టుల విషయంలో సీఎం చంద్రబాబు చాలా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యా రని చర్చించుకుంటున్నారు తెలుగు తమ్ముళ్లు. రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో జరిగిన కొన్ని ఘటనలే చంద్రబాబు వ్యాఖ్యలకు కారణమట. ఒంగోలు, మాచర్లలో జరిగిన హత్యలు కోవర్టుల ప్రమేయంతో జరిగాయని భావిస్తోందట టీడీపీ హైకమాండ్. వైసీపీ కుట్ర రాజకీ యాల్లో భాగంగా కోవర్టులను టీడీపీలోకి పంపిస్తుందని అనుమా నమంటున్నారు. కొందరు వైసీపీ నేతలు ఆయా నియోజకవర్గాల్లో తమ ప్రత్యర్థులను టార్గెట్ చేసేందుకు.. ప్రభుత్వం మారగానే టీడీపీలోకి జంప్ అయ్యారని ఆలస్యంగా పసిగట్టారట. రాజకీయ రక్షణ కోసం టీడీపీలో చేరినట్లుగా నటిస్తూ పాతకక్షలు తీర్చుకోవడాని కి..అధికార పార్టీగా ఉన్న టీడీపీని అస్త్రంగా వాడుకుంటున్నారనే సమాచారం చంద్రబాబుకు చేరిందంటున్నారు. పైగా టీడీపీ వర్గపోరు తో చంపుకుంటున్నారని వైసీపీ ప్రచా రం చేస్తుండటం చంద్రబాబుకు ఆగ్ర హం తెప్పించిందట.ఇంటర్నల్ రిపో ర్ట్ ఆధారంగానే మహానాడు వేదికగా చంద్రబాబు అలా స్టేట్‌మెంట్ ఇచ్చారని..క్యాడర్‌ను కూడా అలర్ట్ చేశారని అంటున్నారు తెలుగు తమ్ముళ్లు.. పల్నాడు జంట హత్యల ఘటన వెనుక వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందనేది టీడీపీ హైకమాండ్ అనుమానమట. పిన్నెల్లి మద్దతుతోనే గుండ్లపాడు హత్యలు జరిగాయని..అధికారం పోవడం తోనే పిన్నెల్లికి సన్నిహితంగా ఉన్న కొందరు వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించి..టీడీపీలో చేరి తమ నేతలను హతమార్చారని మండిపడు తున్నారు తెలుగు తమ్ముళ్లుఅయితే పొద్దుతిరుగుడు పువ్వులతో జాగ్రత్తగా ఉండాలంటూ వైసీపీని వీడి కూటమి పార్టీల్లోకి వస్తున్న నేతల గురించి ఈ మధ్య మంత్రి పయ్యావుల కేశవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వైసీపీ నేతలకు పోలీసు అధికారులు సహకరిస్తున్నట్టు టీడీపీలో చర్చ జరుగుతోంది. పల్నాడు జిల్లా ఎస్పీ వ్యవహారశైలిపైనా టీడీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు పోలీసు అధికారులు కోవర్టులకు సహకరిస్తున్నట్టు అనుమానిస్తున్నారు. ఫ్యాక్షన్ ప్రభావం ఉన్న నియోజకవర్గాల్లో కోవర్టు రాజకీయాలు ఎక్కువగా జరుగుతున్నట్టు టీడీపీ నేతలు చెబుతున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు హత్య జరిగాయి. ఆ హత్యలు చేసుకుంది టీడీపీలోని రెండు వర్గాలేనని పోలీస్ అధికారులు ప్రెస్‌మీట్లు పెట్టి మరీ స్టేట్‌మెంట్లు ఇచ్చుకున్నారు. దీన్ని అస్త్రంగా మార్చుకుని..కూటమి ప్రభుత్వంలో లా ఆర్డర్ దెబ్బతిందని..టీడీపీ హత్యలను ప్రోత్సహిస్తుందని వాయిస్ రైజ్ చేస్తూ వచ్చింది వైసీపీ.అయితే హత్యల విషయంలో డిటేయిల్డ్ రిపోర్ట్ తెప్పిస్తే..హత్యకు పాల్పడ్డ వారంతా టీడీపీలో కొత్తగా చేరిన వారేనని గుర్తించారట. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిరాగానే.. టీడీపీ కండువా కప్పుకుని సేఫ్‌గా షెల్టర్ పొందడమే కాకుండా..టీడీపీలో ఉన్న తమ నేతలను వైసీపీ వలస నేతలు చంపారని ఆలస్యంగా గ్రహించారట. అందుకే చంద్రబాబు ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారని..కోవర్టుల విషయంలో పార్టీలో ఇంటర్నల్‌గా పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు మాస్టర్ ప్లాన్ రెడీ చేసిందట టీడీపీ హైకమాండ్.

# ఇజ్రాయెల్‌తో అంటకాగుతారా?

**ఎంఐటీలో ఇండో అమెరికన్ విద్యార్థిని మేఘా వేమూరి సంచలన ప్రసంగం**
**విద్యార్థులు స్వేచ్ఛా పాలస్తీనాను కోరుకుంటున్నారు**



మసాచుసెట్స్, మే 31: ఒక వైపు పాలస్తీనా అనుకూల వైఖరితో వ్యవహరించే విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కక్షగట్టి దేశ బహిష్కరణ విధిస్తున్న క్రమంలో మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) గ్రాడ్యుయేషన్ డేలో భారత సంతతికి చెందిన మేఘా వేమూరి చేసిన ప్రారంభ ప్రసంగం సంచలనం సృష్టించింది. ఎంఐటీ క్లాస్ 2025 అధ్యక్షురాలు అయిన మేఘా వేమూరి పాలస్తీనా సంఘీభావానికి ప్రతీక అయిన కెఫియే ధరించి ప్రసంగం చేశారు. ఇజ్రాయెల్‌తో విశ్వవిద్యాలయ సంబంధాలను ఆమె తన ప్రసంగంలో నిశితంగా విమర్శించారు. ఎంఐటీ విద్యార్థులు స్వేచ్ఛ పాలస్తీనాను కోరుకుంటున్నారని పేర్కొనడమే కాక, మారణ హోమానికి పాల్పడుతున్న ఇజ్రాయెల్‌తో ఎంఐటీ యూనివర్సిటీ ఒప్పందం కుదుర్చుకోవడమేమిటని ఆమె ప్రశ్నించింది. పాలస్తీనా ప్రజలకు ఎంఐటీ విద్యార్థులు అండగా నిలవడాన్ని ఆమె ప్రశంసిస్తూ మారణ హోమాన్ని తామెంతమాత్రం సహించమని హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో సంబంధాలు తెంపుకోవడానికి విద్యార్థులు ఇటీవల చూపుతున్న చొరవను ఆమె ప్రశంసించారు. 'మీరు గాజాలో శాశ్వత కాల్పుల విరమణకు పిలుపునిచ్చారు. క్యాంపస్‌లో పాలస్తీనా అనుకూల కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. మీరు అన్ని దిశల నుంచి, ముఖ్యంగా మీ సొంత విద్యాలయ అధికారుల నుంచి బెదిరింపులు, అణచివేతను ఎదుర్కొన్నారు. కానీ మీరు విజయం సాధించారు' అని ఆమె విద్యార్థులను ప్రశంసించారు. తనకు తెలిసి ఎంఐటీ సంఘం ఎన్నడూ మారణహోమాన్ని సహించదని ఆమె పేర్కొన్నారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మే 31: రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లుకు సంబంధించి శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సమాచార, డిఆర్డీఏ, సంక్షేమ, అటవీ, ఉద్యాన, వ్యవసాయ తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అమరవీరుల స్తూపం, డా బిఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలను పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ అతిథులు కూర్చోడానికి షామియానాలు, కుర్చీలు, సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యాన, ఆర్ అండ్ బి శాఖల అధికారులు స్టేజ్ ఏర్పాట్లు చేయాలన్నారు, జిల్లా ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని డిపిఆర్వోను ఆదేశించారు. అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో ను, డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు, అత్యవసర వైద్య కేంద్రం, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. మైదానంలో పారిశుద్ధ్య.కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. వేడుకలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్డీఓ కార్యక్రమాలు ఆసాంతం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్ తహసీల్దార్‌గా నాగరాజ్‌గౌడ్



**జననినాదం,సిర్పూర్(యు),31:** లింగాపూర్ తహసీల్దార్ గా బి.నాగరాజ్‌గౌడ్ శనివారం భాద్యతలు స్వీకరించారు. లింగాపూర్ తాహసిల్దార్ పోస్టు ఖాళీగా ఉండడంతో సిర్పూర్(యు) తహశీల్దార్‌ను ఇచ్చార్జ్ బాధ్యతలు అప్పగించారు. అయినను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కాగజ్‌నగర్‌లో విధులు నిర్వహించిన బి.నాగరాజ్‌గౌడ్ లింగాపూర్ తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించి సిబ్బందితో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తము వచ్చే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

# పార్లమెంటరీ డిప్లమసీ ప్రాముఖ్యత



పహల్గాం నేపథ్యంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిందని ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు బృందాలు పలు దేశాలు పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ దౌత్యం ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడం ముదావహం.రెండు దేశాల మధ్య వుండే చుట్టరికాన్ని దౌత్య సంబంధం అంటారు. ఇది రెండు ప్రభుత్వాల మధ్య నడిచే వ్యవహారం. ఈ వ్యవహారాన్ని నడపటానికి రాయబారులు, దౌత్య కార్యాలయాలు ఉంటాయి. ఇది ఒక ఎత్తైతే, రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చెయ్యటానికి అనధికార మార్గాలు చాలా ఉంటాయి. ఈ అనధికార మార్గాలు ప్రభుత్వ విధానానికి అనుగుణంగానే వుంటాయి. కానీ వీటి పరిధి విశాలంగా ఉంటుంది. ఈ మార్గాలలో పార్లమెంటరీ దౌత్యం ముఖ్యమైనది. ఒక దేశ పార్లమెంటు నెరిపే దౌత్యంతో మరో దేశం సులభంగా కనెక్ట్ అవుతుంది. ఇది ఇరు ప్రజలకు మధ్య వ్యవహారం. అందుకే పార్లమెంటరీ దౌత్యాన్ని ట్రాక్ 2 డిప్లమసి అంటారు. పార్లమెంటు సభ్యులకుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. దౌత్యవేత్తలు ఒక చట్రంలో పని చేస్తారు.

పార్లమెంటరీ బృందాలు ఒప్పందాలు చెయ్యవు. ఒడంబడికలు కుదుర్చుకోవు. అవి చేసేదల్లా ప్రజల మధ్య సుహృద్భావ వాతావరణం కలగచెయ్యటమే. దౌత్యవేత్తలు ఒక మాట అన్నారంటే అది ప్రభుత్వ విధానం అవుతుంది. పార్లమెంటు సభ్యులు చెప్పేది ప్రజల మనోభావన. దానిలో ఒక భావోద్వేగం వుంటుంది. దానిని ప్రభుత్వ విధాన ప్రకటనగా చూడరు.

పైగా వారి భాష దౌత్య భాషకు భిన్నంగా వుంటుంది. అందుకే పార్లమెంటు సభ్యుల మాటలు వినేవారు బాగా కనెక్ట్ అవుతారు. పార్లమెంటరీ దౌత్యంలో మరో ముఖ్యమైన విషయం, స్వదేశంలో ప్రభుత్వానికి విపక్షాలకు అభిప్రాయ బేధాలున్నా, విదేశీ గడ్డ మీద అందరూ ఒకే మాట మీద నిలబడతారు. ఇది మన సంప్రదాయం. అందుకే పార్లమెంటు బృందాలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పని చేసినా, వారి మాట పార్టీ విధానంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఉంటుంది. ఇది మన పార్లమెంటరీ సంప్రదాయపు ఔన్నత్యం. విదేశాలతో సంబంధాలు పూర్తిగా ప్రభుత్వ పరిధిలోని అంశం. ఆ విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకునే పార్లమెంటు సభ్యులు వారి దౌత్యాన్ని నెరుపుతారు.పార్లమెంటరీ దౌత్యానికి ఫ్లెక్సిబిలిటీ ఉంటుంది. ఎందుకంటే దౌత్య అధికారులకు లేని స్వేచ్ఛ వీరికి ఉంటుంది. అందుకనే కొన్ని సందర్భాలలో ఒక ప్రభుత్వం మరో ప్రభుత్వానికి చెప్పటానికి వెనకాడే విషయాలను పార్లమెంటరీ దౌత్యం ద్వారా సాకారం అవుతుంది. పార్లమెంటు బృందం ఒక దేశ పర్యటనకు బయల్దేరే ముందు ఆ బృందంలో సభ్యులు ఎవరు అనేది ఆయా పార్టీల నేతలు నిర్ణయిస్తారు. ప్రస్తుత సందర్భంలో ఆ సంప్రదాయాన్ని ప్రభుత్వం పాటించలేదు. ఇటువంటి సమయంలో రాజకీయ కోణం లేకపోతే బాగుండేది. దేశ ప్రయోజనం ముఖ్యమైనప్పుడు అన్ని పార్టీలను కలుపుకొని పోవాలి కదా. అలా చేయకపోవటం అనుచితం. దానిమీద వివాదం చెయ్యటానికి ఇది సరైన సమయం కాదు.

పార్లమెంటరీ బృందం పర్యటనకు ఒక దేశం వెళ్లే ముందు చాలా కసరత్తు ఉంటుంది. అక్కడ చర్చల్లో ఏ అంశాలు ప్రస్తావనకు వస్తాయి? దానికి మన వారి స్పందన ఎలా వుండాలి? అవతలి వారితో మనం ఏ అంశాలను, ఏ మేరకు కదపాలి? అన్న విషయాల మీద విదేశాంగ శాఖ అధికారులు పార్లమెంటు సభ్యుల బృందానికి బ్రీఫింగ్ ఇస్తారు. సదరు బృందం పర్యటించే దేశానికి మనకు మధ్య వున్న సంబంధాల బలం, బలహీనత లాంటి అంశాలను అధికారులు వివరిస్తారు. ఆ అవగాహనతో పార్లమెంటు సభ్యులు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తారు.

ప్రభుత్వ అధినేతలుగానీ, మంత్రులుగానీ, దౌత్య అధికారులుగానీ వ్యవహరించటానికి కొన్ని ప్రోటోకాల్స్ వుంటాయి. పార్లమెంటు సభ్యులు ఈ ప్రోటోకాల్ చట్రంలో వుండరు. వీరికుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. పార్లమెంటు సభ్యులకు అనేక వర్గాలతో మాట్లాడుకునే స్వేచ్ఛ ఉంటుంది. ఆ వర్గాల వారు పార్లమెంటు సభ్యులతో పాటుగా, ఆ దేశ మేధావులు, కవులు, కళాకారులు, విద్యావేత్తలు, మీడియా సంస్థలు, అక్కడ స్థిరపడిన మన దేశపు సంతతి వారు%% వీరందరితో కలివిడిగా మాట్లాడే అవకాశం పార్లమెంటు బృందాలకు ఉంటుంది. అందుకే 'ఆపరేషన్ సిందూర్'ను ప్రపంచానికి చెప్పటానికి, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కూడగట్టటానికి భారత ప్రభుత్వం పార్లమెంటరీ బందాలను పలు దేశాలకు పంపిస్తోంది.

ఈ మధ్యకాలంలో దేశాల ప్రజల మధ్య ద్వైపాక్షిక సత్సంబంధాలు బలోపేతం అవ్వటానికి పార్లమెంటు దౌత్యం ఒక ముఖ్యమైన ఛానల్‌గా ప్రాచుర్యంలోకి వచ్చింది. పార్లమెంటు బృందాలు మరో దేశంలో పార్లమెంటు సభ్యులకు మన దేశం పట్ల సుహృద్భావ వాతావరణం కలిగిస్తాయి. అలాగే ఇతర దేశాల పార్లమెంటు బృందాలు కూడా మన దేశంలో పర్యటించినప్పుడు వారి దేశపు విధానాలకు అవగాహనా కల్పిస్తుంటాయి. ఇది పార్లమెంటరీ వ్యవస్థలో నిరంతరం జరిగే ప్రక్రియ. పార్లమెంటరీ దౌత్యాన్ని బలోపేతం చెయ్యటానికి మన దేశంలో పార్లమెంటరీ మైత్రీ సంఘాలు వున్నాయి. అవి రష్యా, చైనా, జపాన్, దక్షిణ కొరియా, మంగోలియా, వియత్నాం, శ్రీలంక, యూరోపియన్ యూనియన్, లాటిన్ అమెరికా లాంటి ప్రాంతాలతో అనుసంధానమై మైత్రీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి.మరోవైపు బహు పాక్షిక పార్లమెంటు సంబంధాలు నెరపటానికికొన్ని అంతర్జాతీయ వేదికలున్నాయి. అందులో ముఖ్యమైనవి కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ), మరొకటి ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపియు). ఈ వేదికలు నిర్వహించే సమావేశాలు ఒక ఎజెండా ప్రకారం నడుస్తాయి. ఉదాహరణకు పర్యావరణ సమతుల్యం, ఆహార భద్రత, బాలల హక్కుల పరిరక్షణ, లాంటి అంశాలు. ద్వైపాక్షిక సంప్రదింపులు ఒక ఎజెండా చట్రంలో ఇరుక్కొని వుండవు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేపట్టవలసి వచ్చిందీ ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు సభ్యులు సరైన ప్రతినిధులు. ఉగ్రవాద ఘాతుకాలకు మనం బలి అవుతున్నాం కాబట్టి మన పోరాటం మనం చెయ్యాలి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలను ఒప్పించాలి. మన పార్లమెంటు బృందాలు ఉగ్రవాదం మీద మన దేశం వైఖరిని వివరిస్తారు. ఈ వివరణ కేవలం విదేశీ పార్లమెంటులకే కాక అక్కడ ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసే పలుకుబడిగల వర్గాల వారికి కూడా వివరిస్తాయి. ఉగ్రవాదం జరిపే నరమేధానికి మన దేశం ఏవిధంగా నష్టపోయింది, ఏవిధంగా ఇప్పటివరకు సహనం వహించిందీ వివరిస్తారు. ఇవి ఇరు దేశాల ప్రజల మధ్య జరిగే సంప్రదింపులు. అవతలి వారు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వటం, సందేహాలను నివృత్తి చెయ్యటం, అమాయక ప్రజలు ఉగ్రవాదానికి ఏవిధంగా బలి అవుతున్నారో వివరించటం ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనం చేసే పోరాటానికి ప్రపంచ మద్దతు కూడగట్టటానికి గట్టి ప్రయత్నం. 'ఆపరేషన్ సిందూర్' అనే సైనిక చర్య ద్వారా పాకిస్తాన్‌లో వున్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాము. కానీ ఉగ్రవాదం ధ్వంసం కాలేదు. అది ధ్వంసం కావాలంటే ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. అందుకోసం పాకిస్తాన్ మీద ఒత్తిడి తేవాలి. ఉగ్రవాదం ముప్పు ఎప్పుడు, ఎక్కడ కాలు మోపుతుందన్న విషయంలో ప్రపంచమంతా అప్రమత్తంగా ఉండవలసిన ఆవశ్యకతను, బాధను అనుభవించిన జాతిగా మనం వివరించాలి. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో పాకిస్తాన్ అదేపనిగా అణ్వస్త్రాల ప్రస్తావన తేవటం ఒక విఫలమైన రాజ్యం చేసే బాధ్యతారాహిత్య ప్రేలాపనగా ప్రపంచానికి మనం చూపెట్టాలి. ఉగ్రవాదాన్ని ప్రపంచం ఒకింత ఉదాసీనతతో చూసినా, అణ్వస్త్రాల విషయం అలా కాదు. 1945లో హిరోషిమా, నాగసాకి నగరాల మీద అణుబాంబులు వేసినప్పటి నుంచి నేటి వరకు అణ్వస్త్రాలను యుద్ధంలో ప్రయోగించాలన్న ఆలోచన ఎవరికీ రాలేదు, ఒక్క పాకిస్తాన్‌కి తప్ప. 1945 తరువాత ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. కానీ ఏనాడూ అణుబాంబుల ప్రస్తావన తెర పైకి రాలేదు. అణ్వాయుధాలు ప్రయోగించితే మానవాళి మొత్తం న్యూక్లియర్ నిర్యాణం ఎదుర్కోవలసి ఉంటుంది. కాబట్టి అస్థిరమైన రాజకీయ వ్యవస్థ చేతిలో అణ్వాయుధాలు ఎంత ప్రమాదమో, అలాంటి ఆయుధాలను నిర్వీర్యం చేయవలసిన అవసరం గురించి ప్రపంచానికి నొక్కి వొక్కాణించాలి. ఈ ప్రక్రియలో మన పార్లమెంటు బృందాలు అనుకున్న ఫలితాలు సాధిస్తాయని ఆశిద్దాం.

## నేడు ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం




ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం (గ్లోబల్ పేరెంట్స్ డే)ను ప్రతి ఏడాది జూన్ 1న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. పిల్లలు పెద్దవుతున్నకొద్దీ పెద్దవాళ్లు చిన్నపిల్లలుగా మారిపోతుంటారు. ఉద్యోగాలు, వ్యాపారాల రీత్యా బిడ్డలు వదిలి వెళ్లిపోతుంటే ఒంటరిగా బతకలేక తల్లిదండ్రులు కఠిన పరీక్షలు ఎదుర్కొంటారు. ఈ క్రమంలో వారు పిల్లలతో ఉందామని ఆశపడతారు. కానీ వారి కోరిక నేరవేరదు. దీంతో మానసిక వ్యాధికి గురవుతుంటారు. ఇటువంటివారి వేదనను గుర్తించి ఏడాదిలో ఒక్కరోజైనా వారి ఆశను నేరవేర్చడానికి ఏర్పాటైందే ఈ తల్లిదండ్రుల దినోత్సవం. ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవాన్ని 2012లో యూఎన్ జనరల్ అసెంబ్లీ తీర్మానం చేసింది. తల్లిదండ్రుల దినోత్సవాన్ని నిర్వహించాలన్న ప్రతిపాదన అమెరికాలో మొదలైంది. 1984లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ అధికారికంగా ఈ దినోత్సవానికి ఆమోద ముద్రవేశారు. దీంతో అప్పటి నుంచి తల్లిదండ్రుల దినోత్సవాన్ని ప్రపంచ దేశాలు నిర్వహిస్తున్నాయి. వివిధ దేశాల్లో ఈ దినోత్సవాన్ని వేరువేరు తేదిల్లో జరుపుకుంటారు. తల్లిదండ్రుల విషయంలో ఎటువంటి భేదం ఉండకూడదని సుప్రీం కోర్టు ఆదేశించడంతో పేరెంట్స్ డే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ప్రస్తుతం ఈ కోవిడ్ 19 మహమ్మారి సమయంలో తల్లిదండ్రుల తమ పిల్లల విషయంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, వారి పట్ల వహిస్తున్న శ్రద్ధ అభినందనీయం. అంతేకాదు శ్రామిక కుటుంబాలు ఈ విపత్తు సమయంలో కాలిబాటన తమ సొంత గూటికి వెళ్తున్నప్పుడు వెంట తమ పిల్లలు మరో వైపు లగేజీ ఇంకోవైపు అధిక ఉష్ణోగ్రతలను, ఆకలిదప్పులను ఓర్చుకుంటూ ప్రపంచమంతా విస్మయం చెందేలా వారు సాగించిన పయనానికి ప్రభుత్వాలే కదిలి వచ్చేలా చేశారు. ఇలాంటి ఆపద సమయంలో కుటుంబం ఆసరా, తల్లిదండ్రుల తమ పిల్లల పట్ల వహించే బాధ్యతలను, తల్లిదండ్రుల గొప్పదనాన్ని ప్రపంచానికి తెలియజేయడమే కాక గుర్తించేలా చేసింది. ఈ యాంత్రిక జీవనంలో పిల్లలు తమ తల్లిదండ్రులను వృద్ధాప్యంలో వారిని నిర్లక్ష్య చేయకుండా, వృద్ధాశ్రమాలకు తరలించి చేతులు దులుపుకోకుండా వారికి సేవలు చేయడం, మన భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేసిన వారి పట్ల బాధ్యతయుతంగా ఉండేలా చేయడం, అందరూ తమ తల్లిదండ్రులను పేమానురాగాలతో చూసుకునేలా చేయడం మొదలైనవి ఈ దినోత్సవం ముఖ్యోద్దే శాలు.

## కృష్ణానదికి పోటెత్తున్న నీరు

విజయవాడ, మే 31: నైరుతి రుతుపవనాలు ముందే రావడంతో పాటు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. నైరుతి రుతుపవనాలు రాక ముందే కర్ణాటక మహారాష్ట్రలో అకాల వర్షాలు దంచి కొట్టాయి. వీటికి తోడు రుతుపవనాలు రావడంతోవర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీంతో మే నెలలో కురిసిన అకాల వర్షాలు చెరువులు, నదులు ఎండిపోతున్నాయి. కొన్ని రోజులుగా కర్ణాటక, మహారాష్ట్ర,కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ భారీ వర్షాల కారణంగా కృష్ణానదికి వరద పోటెత్తుతోంది. ప్రస్తుతం కృష్ణ నది పై ఉన్న జూరాల డ్యామ్ శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతుంది.వచ్చే ఎన్నికల్లోనూ మనదే జయం జూరాల ప్రాజెక్టుకు... తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న జూరాల ప్రాజెక్టు కు గత మూడు రోజులుగా వరద నీరు పోటెత్తుతుంది. ప్రస్తుతం ఇన్ ఫో 3,258 క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 805 క్యూసెక్కులుగా ఉంది. కంటిన్యూగా వరద వస్తుండటంతో ప్రాజెక్టు నీటి నిల్వలు క్రమంగా పెరుగుతున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. జూరాల పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా.. ప్రస్తుతం 318.490 మీటర్లకు చేరుకుంది. అలాగే పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 5.928 టీఎంసీలుగా కొనసాగుతోంది. ప్రస్తుతం వస్తున్న వరద ఇలానే కొనసాగితే మరో వారం రోజుల్లో జూరాల డ్యామ్ పూర్తి స్థాయికి నిండి గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఇక ప్రత్యర్థులకు చుక్కలే ఎగువన కురుస్తున్న వర్షాలకు... ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు తోడు ఉప నదులకు వరద నీరు పోటెత్తడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద తాకిడి పెరిగింది. ప్రతి సంవత్సరం జులై నెలలో వరద ప్రారంభం అవ్వనుండగా ఈ సారి అకాల వర్షాల కారణంగా ముందస్తుగానే శ్రీశైలం డ్యామ్ కు వరద వచ్చి చేరుతుంది. నిన్న ఉదయానికి ఎగువ నుంచి 4,462 క్యూసెక్కుల వరద వస్తుండగా 19,070 క్యూసెక్కులు ఔట్ ఫ్లో దిగువకు వెళ్తుంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 817.20 అడుగులకు చేరుకుంది. ఎగువ నుంచి ముందస్తుగానే వరద ప్రారంభం కావడంతో అప్రమత్తమైన అధికారులు ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. దీంతో ఎగువ నుంచి వస్తున్న వరద కంటే దిగువకు వెళ్తున్న ఔట్ ఫ్లో అధికంగా ఉందని అధికారులు తెలిపారు. మొత్తం మీద ఏపీ, తెలంగాణలలో ప్రాజెక్టులు జల కళను సంతరించుకున్నాయి.

## లక్షకు లక్ష అంటూ చీటింగ్

హైదరాబాద్, మే 31,: స్టాక్ మార్కెట్లో డబ్బుల పంట పండుతోంది.. లక్ష పెడితే.. కొద్ది రోజుల్లోనే లక్ష వస్తాయి.. లక్షకు లక్ష అని ఓ కంపెనీ ఆశచూపడంతో అమాయకులు నిండా మునిగిపోయారు. నిజమేనని నమ్ముకుని ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకుని సంపాదించుకున్న సొమ్ము, మరికాస్త అప్పులు చేసి పెట్టుబడిగా పెట్టారు. ఇప్పుడు తమకు న్యాయం చేయాలని పోలీసుల వద్దకు పరుగులు పెడుతున్నారు. మేడ్చల్ జిల్లాజీడిమెట్ల పియస్ పరిదిలోని చింతల్ లో కొద్ది రోజుల కిందట ది పెంగ్విన్ పేరుతో ఓ కంపెనీ ఏర్పాటయింది. తాము స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ చేస్తామని .. ప్రచారం చేసుకుంది. తమ వద్ద పెట్టుబడి పెడితే లక్ష రూపాయలకు లక్ష లాభం ఇస్తామని చెప్పి 1500మంది కస్టమర్ల వద్ద 150 కోట్లు వసూలుచేశారు. ఇప్పుడు లక్షకు లక్షకాదు కదా..అసలు కూడా ఇవ్వకుండా పరారయ్యారు. మోసపోయామని గ్రహించి జీడిమెట్ల పియస్ కి భాదితులు క్యూ కట్టారు.

చింతల్, గణేష్‌నగర్‌లో 'ది పెంగ్విన్ సెక్యూరిటీస్' అనే పేరుతో కొందరు ఒక సంస్థను ఏర్పాటు చేశారు. కాస్త హైఫైగా ఏర్పాటు చేసిన సంస్థ గురించి అక్కడి స్థానికుల్లో గొప్పగా ప్రచారం చేయించుకున్నారు. స్టాక్ మార్కెట్లలో కోట్లు సంపాదించారని ప్రచారం చేసుకున్నారు. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడితే తక్కువ కాలంలోనే మంచి రాబడి వస్తుందని అందర్నీ నమ్మించారు. తాము పెట్టిన పెట్టుబడికి కోట్లు సంపాదించామని ఇంకా ఎక్కువ పెట్టుబడి పెడితే ఇంకా ఎక్కువ వస్తుందని..అందుకే జనాల సొమ్ముతో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నామని చెప్పారు.

మొదట్లో పెట్టుబడులు పెట్టిన వారికి ఆకర్షణీయమైన పథకాలతో తిరిగి డబ్బులు ఇచ్చారు. అలా డబ్బులు పొందిన వారు ప్రచారం చేయడమే కాదు.. మరికొంత సొమ్ము వవేసి అక్కడే జమ చేయడం ప్రారంభించారు. కొద్దిరోజులు పోయాక తమ వద్ద వారి సొమ్ము పేరుకుపోయిందని.. అంతా స్టాక్స్ లో పెడుతున్నామని భారీగా పెరుగుతోందని నమ్మిస్తూ వచ్చారు. అయితే కొద్ది రోజులుగా ఎవరికీ డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు. అప్పటికే వీరి మాయమాటలు నమ్మిన సుమారు 1,500 మంది అమాయకులు తమ కష్టార్జితాన్ని ఈ సంస్థలో పెట్టుబడులుగా పెట్టారు. హఠాత్తుగా ఓ రోజు బోర్డు తిప్పేశారు.మదుపర్లకు నమ్మకం కలిగించేందుకు వారికి బాండ్ల రూపంలో కొన్ని పత్రాలను కూడా సంస్థ నిర్వాహకులు అందజేశారు. అవి ఎందుకు పనికి రావని తేలిపోయింది. బాధితుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు వాళ్లెవరు ఇంత ఈజీగా ఎలా మోసం చేశారన్నదానిపై దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రపంచ స్థాయి పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్న మంత్రి శ్రీధర్ బాబు

### -మంథనిలో ఘనంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు
### -ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్



మంథని ప్రతినిధి, మే 31: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనుగుణంగా నడుచుకుంటూ తెలంగాణను ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను మంథని గాంధీచౌక్ లో పట్టణ యూత్ అధ్యక్షుడు పెంటరీ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కేక్ కట్ చేసి బాణా సంఛా పేల్చి డీజె చప్పుళ్లతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని, మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసస్తూ ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. అంతేగాకుండా శాసన సభ వ్యవహారాలను చక్క దిద్దటంలో దిట్టగా మంత్రి శ్రీధర్ బాబు పేరు సంపాదించుకున్నారని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నిత్యం ప్రజా సేవలో భాగస్వామ్యం కావడానికి భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పన, విద్యాసంస్థల స్థాపన, ఆరోగ్య సేవల మెరుగుదల, రైతుల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలు మంథనిని అభివృద్ధికి చిరునామాగా మార్చాయని అన్నారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా మంథని ఆర్థిక వృద్ధికి బాటలు వేస్తున్నారని. తెలంగాణ పెట్టుబడులకు కేరాఫ్ గా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే, పిఎసిఎస్ డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోట్ల తిరుపతి యాదవ్, జనగామ సర్సింగారావు, పేరవేన లింగయ్య, అజీంఖాన్, గొటికార్ కిషన్, వొడ్నాల శ్రీనివాస్, సేగ్గెం రాజేష్, బండారి ప్రసాద్, డిగంబర్, మంథని శ్రీనివాస్, పర్ష శ్రీనివాస్, నీహారిక, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ స్ఫూర్తితో సేంద్రియ సేద్యంలోకి..





మారిన జీవన విధానం, పురుగుమందులతో సావాసం చేసిన ఆహార ధాన్యాలు వెరిసి మనిషి ఆరోగ్యాన్ని కుదేలు చేస్తున్నాయి. ఈ విషయం తెలిసినా.. దేన్నీ నియంత్రించ లేని పరిస్థితిలో ఉన్నాం. ఈ యువరైతు మాత్రం.. ఈ విష వలయం నుంచి తన కుటుంబాన్ని కాపాడుకోవాలని భావించాడు. తనతోపాటు పదిమందికైనా ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని అనుకున్నాడు. తనకు ఎదురైన చేదు అనుభవాలకు పరిష్కారం సేంద్రియ వ్యవసాయమే అని నిశ్చయించుకున్నాడు. రాత్రిళ్లు ఉద్యోగం చేస్తూ, పగలంతా వ్యవసాయం చేస్తూ ఆరోగ్యకరమైన ఫలసాయం పొందుతున్న 35 ఏండ్ల రైతు అయిలపురం అనిల్‌రెడ్డి సాగుబడి పాఠం చదివేయండి.

యువ రైతు అనిల్‌రెడ్డిది సిద్దిపేట జిల్లా తొగుట మండలం పెద్దమా సాన్‌పల్లి. అక్కడ వాళ్లకు నాలుగు ఎకరాల వ్యవసాయ క్షేత్రం ఉంది. ఎంబీఏ చదివిన అనిల్ ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నా డు. వర్క్ ఫ్రమ్ హోమ్ కావడంతో ఇంటిపట్టునే ఉంటున్నాడు. ఇరవై ఏండ్ల కిందట అనిల్ తల్లికి క్యాన్సర్ సోకింది. కుటుంబం అంతా ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఆమెను కాపాడుకుంది. తల్లికి క్యాన్సర్ రావడానికి కృత్రిమ ఎరువులతో పండించిన పంటల ఉత్పత్తులు కూడా ఓ కారణమని వైద్యులు చెప్పిన మాట పదిహేనేండ్ల అనిల్‌ను ఆలోచనలో పడేశాయి. అప్పట్నుంచే సేంద్రియ వ్యవసాయం గురించి పరిశోధన మొదలుపెట్టాడు. తరచూ వ్యవసాయ అధికారులను సంప్రదించే వాడు.**దిగుబడి తగ్గినా..:** ఏండ్లు గడిచిపోయాయి. చదువు, ఉద్యోగం, కుటుంబ బాధ్యతల కారణంగా వ్యవసాయంపై అంతగా దృష్టి సారించలేదు. నాలుగేండ్ల కిందట సేంద్రియ పద్ధతిలో సాగు మొదలుపెట్టాడు. పశువుల జీవామృతం, కంపోస్టు ఎరువులు, వేప పిండిని ఎరువుగా మలిచి వరి పంట సాగు చేశాడు. అయితే, రసాయ న ఎరువులతో సాగు చేసినప్పుడు ఎకరాకు 15 క్వింటాళ్ల ధాన్యం చేతికొస్తే.. సేంద్రియ పద్ధతిలో సాగు చేయగా 10 క్వింటాళ్ల దిగుబడే చేతికొచ్చింది.దిగుబడి కాదు..ఆరోగ్య భద్రతే ప్రధానంఅని భావించా డు అనిల్. మరింత కష్టపడి, సంప్రదాయ విధానాలు కూడా పాటిస్తూ వ్యవసాయం కొనసాగించి పంట దిగుబడి కూడా పెంచగలిగాడు.

**కూరగాయలూ సేంద్రియమే..:** సేంద్రియ పద్ధతుల్లో వరి సాగు చేస్తున్న అనిల్‌రెడ్డికి తక్కువ బరువుతో కొడుకు పుట్టాడు. మెరుగైన వైద్యం అందించి బిడ్డను కాపాడుకోగలిగాడు. కృత్రిమ ఎరువులతో పండించిన కూరగాయల వాడకం పుట్టే బిడ్డల మీద ప్రభావం చూపుతాయని వైద్యులు అభిప్రాయపడ్డారు. ఆ మాటతో కాయగూరలు కూడా సేంద్రియ పద్ధతిలో పండించాలని నిర్ణయించుకున్నాడు అనిల్. వ్యవసాయ అధికారి నాగార్జున సహకారంతో సేంద్రియ పద్ధతుల్లో కూరగాయలు పండించే విధానం గురించి తెలుసుకున్నాడు. తన పొలంలో 30 గుంటల స్థలంలో కూరగాయల సాగు మొదలుపెట్టాడు. భూమిలో నత్రజనిని స్థిరీకరించి మొక్కలకు ప్రాణమిచ్చే అజటోబాక్టర్, భాస్వరం, పొటాష్ అందించడానికి రకరకాల బ్యాక్టీరియా ఎరువులను ఉపయోగించాడు. నాలుగు రకాల జీవ ఎరువులను తయారు చేసి.. వాడుకున్నాడు. దీంతోపాటు పదిహేను రోజులకు ఒకసారి వేస్ట్ డీకంపోజర్ ద్రావణాన్ని డ్రిప్ ద్వారా అందించాడు. తెగుళ్లు వచ్చినా, పురుగు పట్టినా పూర్తిస్థాయి సేంద్రియ ఎరువులనే ఉపయోగించాడు. సంప్రదాయ, సేంద్రియ పద్ధతిలో సాగుచేయడం వల్ల బియ్యం చాలా రుచిగా, నాణ్యత కలిగి ఉన్నాయని చెబుతాడు అనిల్. కూరగాయలు కూడా చాలా రుచిగా ఉన్నాయని వీటిని కొనుగోలు చేసినవాళ్లూ చెబుతున్నారు. తన పొలంలో పండించిన కాయగూరలను చుట్టుపక్కల గ్రామాల్లో విక్రయిస్తూ ఆదాయం పొందుతున్నాడు. పెట్టుబడి ఖర్చులు పోను ప్రతినెలా రూ.25 వేల వరకు ఆదాయం వస్తున్నదని అనిల్ చెబుతున్నాడు. తన ఇంటి సమస్యను పరిష్కరించడానికి మొదలుపెట్టిన సేంద్రియ సాగు.. పదిమందికీ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుండటం ఆనందంగా ఉందంటున్నాడు. రైతులంతా రసాయన ఎరువుల వాడకం తగ్గించాలనీ, ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ పాటుపడాలనీ సలహా ఇస్తున్నాడు.

# బిజెపిలో ఎప్పటికీ బిఆర్ఎస్ కలవదు

## విలీనం వార్తలు అన్నీ అసత్య ప్రచారాలే మాజీ స్పీకర్ మధుసూదనాచారి వెల్లడి



హైదరాబాద్,మే 31 :బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలవబోతుందని కొంతమంది వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మధుసూదనాచారి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ వ్యతిరేకంగా టీడీపీ ఆవిర్భావం జరిగింది. ప్రతికూల పరిస్థితుల్లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించారు. తెలంగాణ అంటే నక్సలైట్లు అన్న సందర్భంలో కేసీఆర్ పార్టీని పెట్టారు. కాంగ్రెస్, టీడీపీలకు ధీటుగా టీఆర్ఎస్ ఆవిర్భావం జరిగింది. ఇద్దరు బలమైన నాయకులు చంద్రబాబు, వైఎస్ఆర్‌ను కేసీఆర్ ఎదుర్కొన్నారు. తెలంగాణ సాధించి కేసీఆర్ సీఎం అయ్యి అభివృద్ధి చేశారు. బీఆర్ఎస్ పార్టీని బలహీనపర్చాలని కుట్ర పూరితంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రయోజ నాలను కాపాడవని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సీఎంగా లేనందుకు ప్రజలు బాధపడు తున్నారు. కేసీఆర్ పాలన చర్చకు వస్తే కాంగ్రెస్, బీజేపీల రాజకీయ పునాదులు కదులుతాయి. పరిపాలనలో కాంగ్రెస్, బీజేపీ ప్రజల మెప్పు పొందాలి. కేంద్రమంత్రుల భాష, వారి పాలన ప్రజలు అసహ్యించుకునే విధంగా ఉంది. కేసీఆర్ నాయకత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారు. జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఆవిర్భావ వేడుకలు జరుగుతాయి. కేసీఆర్ ఆలోచనలు నాకు తెలుసు. తెలంగాణ ప్రయోజనాలకు ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగదు. తెలంగాణ ప్రజలు ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటు-ంది. పార్టీలో ఏ నిర్ణయం అయినా కేసీఆర్ తీసుకుంటారు. జూన్ 2వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తారు అని మధుసూదనాచారి తెలిపారు.

# ఈటెల, హరీష్ భేటీ..

## కాళేశ్వరం వ్యవహారమేనా



హైదరాబాద్, మే 31,: కాళేశ్వరం కమిషన్ ఎదుట వీరంతా కూడా హాజరవుతారని వార్తలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాజకీయాలలో సంచలనం నెలకొంది. అయితే దీనికంటే ముందు ఇటీవల ఎర్రవల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో హరీష్ రావుతో కెసిఆర్ భేటీ అయ్యారు. గంటలపాటు మంతనాలు జరిపారు. ఆ తర్వాత విశ్రాంత ఇంజనీర్లతో కూడా భేటీ అయ్యారు. నాడు కాలేశ్వరం ఎత్తిపోతల పథకంలో చోటుచేసుకున్న పరిణామాలపై చర్చించారు. అయితే మొదట్లో కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు కేసిఆర్ హాజరుకాబోరని గులాబీ మీడియా వార్తలు ప్రచురించింది. ఆ తర్వాత కేసీఆర్ మనసు మార్చుకోవడంతో.. ఆయన విచారణకు హాజరవుతారని చెప్పింది. ఇక హరీష్ రావు, కెసిఆర్ భేటీ కావడం సంచలనం సృష్టించింది. అయితే దీనికంటే సంచలనమైన వార్తను.. సంచలనమైన విషయాలను వెల్లడించారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.నాటి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్ కు కూడా కాలేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మొన్న షామీర్ పేట లోని ఓ వ్యవసాయ క్షేత్రంలో హరీష్ రావు, ఈటల రాజేందర్ రహస్యంగా కలుసుకున్నారని పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.. అనంతరం వాళ్ళిద్దరూ కేసీఆర్ తో మాట్లాడారని విమర్శించారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యే ముందు వారిద్దరు అనేక విషయాలు చర్చించుకున్నారని.. అత్యంత రహస్యంగా ఈ భేటీ జరిగిందని.. నాడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణంలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. వారిద్దరు పైకి ప్రత్యర్థులుగా కనిపిస్తున్నారని.. కానీ లోపల మాత్రం ఒకటేనని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. " కాళేశ్వరం విషయంలో కమిషన్ కు వాస్తవాలు చెప్పి ఈటెల రాజేందర్ మోడీ మనిషి అనిపించుకుంటారా లేదా కెసిఆర్ కు అనుకూలంగా చెప్పి బిజెపి వ్యతిరేకి అనిపించుకుంటారా"అనేది ఈటెల రాజేందర్ తేల్చుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు..కాలేశ్వరం పథకం నిర్మాణంలో ఇష్టానుసారంగా వ్యవహరించారు. అక్రమాలకు పాల్పడ్డారు. దాని ఫలితమే ప్రస్తుతం ఈ పర్యవసనాలు. ఇవన్నీ కూడా ప్రజలకు కనిపిస్తున్నాయి. అందువల్లే కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపింది. తద్వారా నాటి ప్రభుత్వ పెద్దల అవినీతి ప్రజల ముందు బహిర్గతమవుతుంది.. ఇదంతా కూడా మేము కక్షతో చేస్తున్నది కాదు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే కమిషన్ విచారణకు హాజరు కావాలంటున్నది.. ఈ వ్యవహారంలో ఇప్పటికే మామా అల్లుడు తీవ్రస్థాయిలో చర్చలు సాగించారు. చివరికి కమిషన్ ఎదుట విచారణకు హాజరు కాకపోతే ఇజ్జత్ పోతుందని భావించి వస్తున్నారని" మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. మహేష్ కుమార్ సంచలన ప్రెస్ మీట్ తెలంగాణ రాజకీయాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. మరి దీనిపై గులాబీ పార్టీ ఎలాంటి కౌంటర్ ఇస్తుందో.. ఈటల రాజేందర్ వర్గీయులు ఇలాంటి సమాధానం చెప్తారో చూడాల్సి ఉంది.

# ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమము



కమాన్ పూర్ మే 31: సింగరేణి సంస్థ ఆర్జీ 2 ఏరియా జీఎం కార్యాలయంలోని సెక్యూరిటీ విభాగంలో ఫిమేల్ జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహించిన శ్రీ ఇ.రాదమ్మ గారు ఈరోజు ఉద్యోగ విరమణ పొందుతున్న సంధర్భంగా జిఎం కార్యాలయం నందు వీడ్కోలు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకటయ్య గారు ముఖ్య అతిధిగా హాజరై ఉద్యోగ విరమణ పొందిన శ్రీ ఇ.రాదమ్మ గారిని శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. సింగరేణిలో సెక్యూరిటి విభాగంలో పని చేసి అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి పదవి విరమణ పొందడం గొప్ప విషయమని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకటయ్య గారు అన్నారు. వారి ఉద్యోగ విరమణ అనంతరం వారి యొక్క శేషజీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, డీజిఎం పర్సనల్ %ఙ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డీజీఎం ఐఈ మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, సీనియర్ ఎస్టేట్స్ సునీతా, పర్చేస్ ఎస్ ఈ పండరీనాధ్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఇఇ సివిల్ రాజు, ఐటి ప్రోగ్రామర్ అశ్వనీ మరియు అన్నీ సంఘాల నాయకులు జీఎం ఆఫీస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు కలెక్టరేట్‌లో నలుగిరికి కరోనా హోం ఐసోలేషన్‌కు ఉద్యోగులు



ఏలూరు,మే 31: దేశవ్యాప్తంగా మరోసారి కరోనా పంజా విప్పుతోంది.. తెలుగు రాష్ట్రాల్లోనూ వరుసగా కేసుల సంఖ్య పెరుగుతూ వచ్చింది.. ఏపీలో పలు జిల్లాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి.. తాజాగా, ఏలూరు కలెక్టరేట్‌లో కరోనా మహమ్మారి కలకలం సృష్టించింది.. కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక సిబ్బందిలో నలుగురికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అందరికీ వైద్య బృందం కరోనా టెస్టులు నిర్వహిస్తున్నారు.. పాజిటివ్ వచ్చిన ఉద్యోగులు ప్రస్తుతం హోమ్ ఐసోలేషన్ లో ఉన్నారు. నాలుగురోజుల క్రితం శాంతినగర్ లో ఉండే ఇద్దరు వృద్ధులకు పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. వారిద్దరు గుంటూరు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటు-న్నారు.. ఇప్పుడు మరో నాలుగు కేసులు వెలుగు చూసినట్టు- అయ్యింది.. కాగా, రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కోవిడ్ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి.. అయితే, కరోనా మహమ్మారి బారిన పడకుండా.. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు..

# సీఎం సహాయనిధి పేదల పాలిట ఓ వరం



నర్సంపేట మే 31 పేద ప్రజలకు సీఎం సహాయనిధి పథకం వరం లాంటిదని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో లింగాపురం గ్రామానికి చెందిన గుగులోతు శ్రీలేఖ 60000,పల్లాటి లింగమూర్తి 57000,గొట్టే మల్లేష్ 22000,ఇందూరి శంకర్ 19000 రూపాయల చెక్కులు మంజూరు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఆరోగ్య పరంగా అండగా నిలిచి స్థానికంగా ప్రతి నెల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందిస్తుందని తెలిపారు.అనారోగ్యంతో చికిత్స పొందిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కులు అందిస్తుందని చెప్పారు.సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఎల్ ఓ సి ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. విద్యా,వైద్యం సమాపాలుగా అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి,సీనియర్ నాయకులు ఇందూరి రాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్,దేనబోయిన ఎల్లయ్య,ఎండీ హసేన్,కొత్తగట్టు రాజయ్య,తలబోయిన దేవయ్య, నమిండ్ల అగ్ని,యువ నాయకులు తప్పేట అఖిల్,మైదం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతోనే 8 కోడెలు మృత్యువాత

**కలెక్టర్‌కు అధికారుల వివరణ**

**తగు రక్షణచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం**

హైదరాబాద్,మే 31: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత , పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడాతు అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి చెందాయని తెలిపారు. మిగతా ఏ కోడెలు మృతి చెందలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అనవసరపు అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, రాహుల్, అభిలాష్, సాహితి, దీప్తి ఆద్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అయితే కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. నిత్యం పచ్చి గడ్డి పెట్టాలని, గోశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కోడెల పంపిణీకి తగు ఏర్పాట్లు- చేయాలని అధికారులకు సూచించారు. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు- తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు- తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 'హైడ్రో'తో ఆదివాసీ హక్కుల ఉల్లంఘన



రాష్ట్రంలో న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా 7,400 మెగావాట్ల సామర్థ్యంతో పంప్ట్ స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఉత్తరాంధ్ర 'ఏజెన్సీ' ప్రాంతాలలో–రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను, ఇతర పేదలను వారి ఆవాసాల నుంచి వెళ్లగొట్టేందుకు ప్రయత్నించడం దారుణం.

హైడ్రో పవర్ ప్రాజెక్టు సామర్థ్యం–కేటాయింపు: పార్వతీపురం మన్యం జిల్లాలో సాలూరు మండలంలో కురుకుట్టి పి.ఎస్.పి (1,200 మెగావాట్లు), పాచిపెంట మండలంలో కర్రివలస పి.ఎస్.పి (1,000 మెగావాట్లు) ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి మండలంలోని పెదకోట పి.ఎస్.పి 2024 ఆగస్టులో దాని సామ ర్థ్యాన్ని 1,500 మెగావాట్లు నుండి 1,800 మెగావాట్లకి పెంచింది. నవయుగ కంపెనీకి గుజ్జిలి పి.ఎస్.పి (1,500 మెగావాట్లు), చిట్టంపాడు పి.ఎస్.పి (800 మెగావాట్లు) కేటాయించారు. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌కు చింతపల్లి, కొయ్యూరు మండలాల్లోని యర్రవరం పి.ఎస్.పి (1,200 మెగావాట్లు) కేటాయించారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టుపై గోప్యత ఎందుకు?: 1/70 చట్టాన్ని, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో వర్తించే వివిధ రాజ్యాంగ నిబంధనలను బహిరంగంగా ధిక్కరిస్తూ ఈ ప్రాజెక్టులకు అనుమతించిన తీరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వీటిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీల షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు నియమాలు (పెసా), అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఏ) ఉన్నాయి. ముఖ్యంగా పెసా లోని సెక్షన్ 5 ప్రకారం ఏదైనా భూసేకరణకు ముందు, ప్రభుత్వం వివరణాత్మక ప్రాజెక్ట్ సమాచారాన్ని మండల ప్రజా పరిషత్‌కి సమర్పించాలి. ఈ సమాచారంలో సమగ్ర ప్రాజెక్ట్ రూపురేఖలు, సామాజిక ప్రభావాలు, భూసేకరణ ప్రత్యేకతలు, కొత్త స్థిరనివాసుల గురించి సమాచారం, వారి తెగలపై సామాజిక ప్రభావం, ప్రభావిత వర్గాలకు ప్రతిపాదిత పరిహారం వంటివి ఉండాలి. అప్పుడు ఎంపిపి చట్టబద్ధంగా ప్రభావిత గ్రామ పంచాయతీ, గ్రామ సభలతో సంప్రదించి వారి అంచనాలు, సిఫార్సులను సేకరించాలి. ఈ సంప్రదింపుల తర్వాత, ఎం.పి.పి ఈ సిఫార్సులను ఏకీకృతం చేసి, భూసేకరణ అధికారికి తుది సిఫార్సును సమర్పించాలి. వారు ఈ సిఫార్సులకు కట్టుబడి ఉండాలి. లేదా తేడా చేస్తే వివరణాత్మక రాతపూర్వక సమాధానం అందించాలి. ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 6, వ్యక్తిగత, కమ్యూనిటీ అటవీ హక్కులను నిర్ణయించే ప్రక్రియను ప్రారంభించడానికి, పర్యవేక్షించడానికి గ్రామసభను ప్రాథమిక అధికారంగా స్పష్టంగా పేర్కొంటుంది. అటవీ భూమిని లేదా అటవీ నివాసుల హక్కులను ప్రభావితం చేసే ఏదైనా ప్రాజెక్ట్ ప్రారంభం నుండే గ్రామసభ పాల్గొనాలని ఎఫ్.ఆర్.ఏ నిర్దేశిస్తుంది. అంతేకాకుండా, ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 4(డి) కమ్యూనిటీ అటవీ వనరులను నియంత్రించడానికి, వన్యప్రాణులు–జీవవైవిధ్య రక్షణకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడానికి గ్రామసభ అధికారాన్ని బలోపేతం చేస్తుంది. ఆదివాసీ తెగలు, కంపెనీలైన వాటాదారులు ఈ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని నిర్దేశిస్తుంది. ఈ సంప్రదింపుల ప్రక్రియను దాటవేశారు. ఈ పి.ఎస్.పి లకు సంబంధించి, ఎటువంటి సమాచారం అందించబడలేదు. ఎటువంటి చర్చ జరగలేదు. పారదర్శకత లేదు. ఈ ప్రాంతాల్లోని ఆదివాసీలకు ఉద్దేశపూర్వకంగా దీన్ని గోప్యంగా ఉంచారు. ఆదివాసీ తెగల నుండి సంప్రదింపులు, సమ్మతి లేకపోవడాన్ని మనం గమనించాలి.

షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమిని లీజుకు ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ భూ బదిలీ నియంత్రణ (ఎల్.టి.ఆర్) చట్టం ద్వారా నిషేధం. షెడ్యూల్డ్ ప్రాంతాలలో ప్రైవేట్ సంస్థలు ప్రాజెక్టులను చేపట్టలేవని సుప్రీంకోర్టు 1997 సమతా కేసులో పేర్కొంది. అంతేకాకుండా, ఇది చట్టబద్ధమైన అవసరం అయినప్పటికీ, గిరిజన సలహా మండలి (టి.ఎ.సి)లో ఈ ప్రాజెక్టులపై చర్చ, ముందస్తు సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పటికీ టి.ఎ.సి ని నియమించలేదు. ఈ ఆరు ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వల్ల కలిగే భారీ స్థాయి స్థానభ్రంశం గురించి, ఆదివాసీ తెగ వర్గాల జీవనోపాధిని కోల్పోయే అవకాశం గురించి ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తుంది.

అటవీ, వ్యవసాయ భూమి సేకరణ: యర్రవరం ప్రాజెక్టుకు అత్యధి కంగా 735.63 ఎకరాలు, తరువాత గుజ్జిలి 673.13 ఎకరాలు, పెదకోట 499.44 ఎకరాలు, కురుకుట్టి 422.99 ఎకరాలు, కర్రివలస 377.99, చిట్టంపాడు 500 ఎకరాలు అవసరం. మొత్తం ఉద్దేశించిన 3,361.35 ఎకరాల భూ సేకరణకు ప్రభుత్వ ప్రణాళిక సిద్ధం చేసింది. కానీ వాస్తవానికి సుమారుపది వేలఎకరాల అటవీ, వ్యవసాయ భూమికి నష్టం జరిగే అవకాశం ఉందని ఆదివాసీ తెగలు పేర్కొంటున్నాయి.

భూసేకరణ సమస్యకు మించి, స్థానిక నీటి వనరులపై ప్రాజెక్టులు ఆధారపడటం వలన నీటి భద్రత గురించి, ఈ వనరులపై ఆధారపడిన ఆదివాసీ తెగలు, దిగువ రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తాయి. ఈ పి.ఎస్.పి లలో ప్రతి ఒక్కటి ఎగువ, దిగువ జలాశయాన్ని నిర్మిస్తారు. దీనికి చాలా పెద్ద మొత్తంలో భూమి అవసరం. వరద ఉధృతితో వేలాది ఎకరాల అటవీ,వ్యవసాయ భూమి మునిగే అవకాశాలు చాలా ఎక్కువ. నీటి భద్రత–ఆందోళన: కురుకుట్టి, కర్రివలస పి.ఎస్.పి లు రెండూ బోదురుగెడ్డ నది నుండి నీటిని తీసుకోవడానికి నిర్ణయించబడ్డాయి. ఇది ఒడిశాలో ఉద్భవించి, ఆంధ్రప్రదేశ్ గుండా ప్రవహించి, నాగావళి నది పరీవాహక ప్రాంతంలోని సువర్ణముఖి నదిలో కలుస్తుంది. ఈ రెండు ప్రాజెక్టులు ఈ నదిపై నిర్మించిన దిగువ జలాశయాన్ని పంచుకుంటాయి. అదే సమయంలో, ఎర్రవరం (పి.ఎస్.పి) ఎర్రవరం, గనగుల గ్రామాల మధ్య ప్రవహించే ఒక చిన్న, పేరులేని ప్రవాహం నుండి నీటిని పొందాలని నిర్ణయించారు. నీరు తగ్గి చివరికి తాండవ జలాశయం ఖాళీ అవుతుంది. దిగువ రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.

శారద నదిలోకి ప్రవహించే రెండు చిన్న ప్రవాహాల నుండి నీటిని తీసుకునే ఓపెన్–లూప్ వ్యవస్థగా మొదట భావించిన గుజ్జిలి పి.ఎస్.పి, తరువాత పర్యావరణ సమస్యలకు ప్రతిస్పందనగా క్లోజ్డ్–లూప్ వ్యవస్థగా పున:రూపకల్పన చేయబడింది. ఇది ఇప్పుడు దిగువ జలాశయం నుండి 6.8 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోనాం జలాశయం నుండి నీటిని ఉపయోగించుకుంటుంది. బొడ్డేరు నదిపై నిర్మించిన కోనాం జలాశయం ప్రస్తుతం 12,638 ఎకరాల సాగునీటి ప్రాంతానికి సేవలు అందిస్తుంది. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఈ పి.ఎస్.పి కి దిగువ జలాశయంగా పనిచేస్తుంది. అదేవిధంగా, పెదకోట పి.ఎస్.పి యొక్క నీటి వనరు కూడా పర్యావరణ పరిగణనల కారణంగా మార్చబడింది. ప్రారంభంలో బొడ్డేరు నది (శారద నది ఉపనది)పై దిగువ జలాశయంతో ఓపెన్–లూప్ వ్యవస్థగా రూపొందిం చబడిన దీనిని క్లోజ్డ్–లూప్ వ్యవస్థగా సవరించారు. బొడ్డేరు నది యొక్క సహజ ప్రవాహాన్ని కాపాడటానికి కోనం జలాశయాన్ని దాని నీటి వనరుగా ఉపయోగించుకోవడానికి కూడా ఉద్దేశించబడింది.

గుజ్జిలి, పెదకోట పి.ఎస్.పిలను క్లోజ్డ్–లూప్‌వ్యవస్థలుగాపున: రూపక ల్పన చేసినప్పటికీ, పర్యావరణ ప్రభావంపై ఆందోళనలు కల్గిస్తోంది. పెదకోట ప్రాజెక్ట్‌ను క్లోజ్డ్–లూప్ వ్యవస్థగా పున:రూపకల్పన చేసిన ప్పటికీ, నిపుణుల అంచనా కమిటీ (ఇ.ఎ.సి) బొడ్డేరు నదిపై దాని దిగువ జలాశయం ఉన్నందున దీనిని ఓపెన్–లూప్ ప్రాజెక్ట్‌గా మార్చా రు. తత్ఫలితంగా, ప్రాజెక్ట్ ప్రతిపాదకులు కేంద్ర విద్యుత్ అథారిటీ (సి.ఇ.ఏ), కేంద్ర జల సంఘం (సి.డబ్ల్యు.సి) నుండి ఆమోదా ల కోసం దీనిని ఓపెన్–లూప్ వ్యవస్థగా పరిగణించి వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (డి.పి.ఆర్)ను సిద్ధం చేయాలని ఇ.ఎ.సి సిఫార్సు చేసింది.

ఇంకా ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఈ ప్రాజెక్టులలో ఆదివాసీలు తమ జీవనోపాధి కోసం–గృహ అవసరాలు, వ్యవసాయం కోసం ఉపయోగించే స్థానిక వనరుల నుండి నీటిని తీసుకోవడం జరుగుతుంది. ఈ వాగులు, నీటి వనరులు వివిధ జలాశయాలకు క్యాచ్‌మెంట్‌లో భాగమని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. వాస్తవానికి, ఇది ప్రాజెక్టు ప్రాంతాల సమీపంలోని ఆదివాసీల నీటి భద్రతపై మాత్రమే కాకుండా, మైదానాల్లోని రైతులపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ప్రాజెక్టుల నీటి డిమాండ్ల విస్తృత ప్రభావాలను పరిగణనలోకి తీసుకోవాలి. ప్రస్తుతం, ఆరు ప్రాజెక్టులకు సంబంధించిన డి.పి.ఆర్ లు తుది దశలో ఉన్నాయి. అయితే కురుకుట్టి, కర్రివలస ప్రాజెక్టులు పొరుగు రాష్ట్రమైన ఒడిశాతో సరిహద్దు వివాదాల రూపంలో అదనపు అడ్డంకులను ఎదుర్కొంటున్నాయి. అయితే బలమైన స్థానిక వ్యతిరేకత కారణంగా యెర్రవరం ప్రాజెక్టు పనులు తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి. మిగిలిన ప్రాజెక్టు బాధిత ఆదివాసీ తెగలు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా కార్పొరేట్ కంపెనీల దోపిడికి అడ్డుగా వున్న రాజ్యాంగ హక్కులను సవరించాలని, రద్దు చేయాలని బాహాటంగానే ప్రభుత్వ పెద్దలు చేస్తున్న వ్యాఖ్యలపై ఆదివాసీలు అప్రమత్తంగా వుండి చట్టాలు, హక్కులను రక్షించుకోవాలి.

# నెలల ముందు బుక్ చేసుకుంటేనే!







పెద్ద పుణ్యక్షేత్రాలకు వెళ్లాలనుకుంటేనో, లేదా సుదూర పర్యటక ప్రాంతాలకు పదిమందీ కలిసి పోవాలనుకుంటేనో మనం నెల ముందు నుంచే ప్లాన్ చేసుకుంటాం. అదే రెస్టారెంట్‌కి వెళ్లాలనుకున్నా మంటే ఇలా అనిపించిందో లేదో అలా అక్కడుంటాం. కానీ ప్రపం చంలోని కొన్ని ప్రత్యేక రెస్టారెంట్లలో విందు చేయాలంటే మాత్రం ముందుగా ప్లాన్ చేసుకోవాల్సిందే. కనీసం రెండు మూడు నెలలల నుంచి ఏడాది ముందు అనుకుంటే తప్ప అక్కడ భోజనాన్ని ఆస్వాది ంచలేని పేరెన్నికగన్న భోజనశాలలు ఉన్నాయి. విందు వినోదాల మేళవింపుగా ఉ ండే వీటికి అంత ప్రత్యేకత ఏంటో తెలుసుకుందాం!

పంచేంద్రియాలూ ఆస్వాదించేలా: ఒకసారి ఇందులోకి ప్రవేశిస్తే.. జిహ్వ మాత్రవే కాదు మనలోని పంచేంద్రియాలూ ఆనందానుభూతిని పొందేలా రూపొందించారు స్పెయిన్‌లోని సబ్‌లిమోషన్ రెస్టారెంట్‌ను. పన్నెండు మంది ఒకసారి కూర్చోగలిగే ఈ రెస్టారెంట్ గదిని ఆగ్మెంటె డ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీల మేళవింపుగా తీర్చిదిద్దారు. ప్రపంచంలోనే ఖరీదైన రెస్టారెంట్ల వరుసలో ముందుండే ఇందులో 20 రకాల వంటకాలతో భోజనాన్ని వడ్డిస్తారు. ఒక్కో పాకం వచ్చినప్పు డూ చుట్టూ ఉన్న గోడలూ, బల్ల సహా అన్నీ ఒక ప్రత్యేక థీమ్‌లోకి మారిపోతాయి. అంటే సముద్ర గర్భంలో తిన్నట్టు, అందమైన పార్కు లో కూర్చున్నట్టు, ఆకాశపుటంచుల్లో విహరిస్తున్నట్టుఇలా అన్నమాట. అంతేకాదు, ఒక్కో రుచీ చూస్తున్నప్పుడు అక్కడి ఉష్ణోగ్రత, వచ్చే వాసనలు, వినిపించే మ్యూజిక్ అన్నీ మారిపోతూ ఉంటాయి.ఆ రుచిని నాలుకే కాదు, మనసూ ఆస్వాదిస్తుందన్నమాట. ఇందుకోసం పేరెన్నిక గన్న సినిమా డైరెక్టర్లు, సంగీత దర్శకులు పనిచేస్తారు. ఈ పన్నెండు మందికీ వడ్డించడానికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 25 మంది షెఫ్‌లు శ్రమిస్తారు. మనిషికి లక్షా 70 వేల రూపాయలపైనే చెల్లించే ఈ ప్రత్యేక రెస్టారెంట్‌లో తినాలంటే కనీసం మూడు నెలల ముందు ఎందుకు బుక్ చేసుకోవాల్సి ఉంటుందో అర్థం అయింది కదూ!వంటకాలు సెంటు వాసన!: పర్‌ఫ్యూమ్‌లాంటి సువాసనలు వెదజల్లే ప్రత్యేక రుచులు ఆస్వాదించాలనుకునే వారు స్పెయిన్ దేశంలోని ఎల్ సెల్లార్ డి క్యాన్ రోకా రెస్టారెంట్‌కి ఓటేస్తారు. ప్రపంచంలోనే మంచి రెస్టారెంట్‌గా వివిధ జాబితాల్లో ఇది నిలిచింది. వంటకాలకు సృజనాత్మకతను జోడించడం ఇక్కడి ప్రత్యేకత. ఉదాహరణకు ఆలివ్ పండ్లకు క్యారమిల్ (ఒకరకమైన పంచదార పాకం)ను జోడించి తినడం అన్నది ప్రత్యేక రుచి. అయితే బోన్సాస్ ఆలివ్ చెట్లతో సహా ఈ క్యారమిలైజ్డ్ ఆలివ్ పండ్లను వడ్డిస్తారన్నమాట. ఇక అధునాతన క్యాటలాన్ డిషెస్%ొ% అంటే మాంసం, సముద్ర ఆహారం, కూరగాయలు కలగలిపి చేసే వంటకాలకు ఇది ప్రసిద్ధి. 60 వేల వైన్ బాటిళ్లు కలిగిన గది ఇక్కడ మరో ప్రత్యేకత. ఇక ఇందులో విందు ఆరగించాలనుకుంటే 11 నెలల నుంచి ఏడాది ముందుగా బుక్ చేసుకోవాలట.రోజుకు 500 రిక్వెస్ట్‌లు: బ్యాంకాక్‌లో భారతీయ షెఫ్ గగన్ ఆనంద్ నడుపుతున్న రెస్టారెంట్ గగన్. రెస్టారెంట్ యజమాని, స్వయంగా షెఫ్ అయిన ఈయన ఫ్యూజన్ వంటకాలు ప్రపంచ వ్యాప్తంగా పేరెన్నికగన్నాయి. ఆసియాలోనే మంచి రెస్టారెంట్లలో గడచిన కొన్ని సంవత్సరాల నుంచీ స్థానాన్ని దక్కించుకుంటున్నది ఇది. ఇక్కడ ఇండియన్ ఫుడ్‌కి థాయ్, జపనీస్ టచ్‌లు ఇచ్చి ఆయన తీర్చిదిద్దే వంటకాలను రుచి చూసిన ఎవరైనా వారెవ్వా అనాల్సిందేనట. ఆయన చేతి వంట రుచి చూడాలని ఉందంటూ రోజుకు 500 రిక్వెస్ట్‌లు వస్తాయట. వరుస క్రమంలో ఆ బుకింగ్‌లు తీసుకునే సరికి ఒక్కో బుకింగ్‌కీ రెండు నుంచి మూడు నెలలు పడుతున్నదట. నగలంత నాజూగ్గా, పెయింటింగ్ వేసినంత శ్రద్ధగా, కళాత్మకంగా కనిపించేలా తయారు చేసిన వంటకాలను రుచి చూడాలంటే గెరానియం రెస్టారెంట్‌లోకి అడుగుపెట్టాల్సిందే. డెన్మార్క్ దేశపు కోపెన్ హాగెన్ పట్టణంలో ఉంది ఇది. మాంసం లేకుండా ఆ దేశంలో దొరికే రకరకాల చేపలు, సముద్ర జీవులతో పాటు కూరగాయలతో అక్కడి వంటకాలను తయారు చేస్తారు. స్టార్టర్లు, ప్రధాన ఆహారం, స్వీట్లు ఇలా 20 రకాలతో ఉండే ఇక్కడి పూర్తి భోజనాన్ని చేయడానికి మూడు గంటల సమయం పడుతుందట. టేబుల్ మీదకి తెచ్చేందుకు ఇక పాకశాలలో వారు ఎంత కష్టపడతారో చెప్పేదేముంది. ఇంత ప్రత్యేకం కాబట్టే రెండు నుంచి మూడు నెలల ముందు బుక్ చేసుకు ంటేనే ఇక్కడి వంటకాలను రుచి చూసే అవకాశం లభిస్తుందట.

ఒబామా మెచ్చిన సుషీ: అద్భుతమైన సుషీలను రుచి చూడాలంటే జపాన్‌లోని సుకియాబాషి జిరో రెస్టారెంట్‌కి వెళ్లాల్సిందే అని చెబుతారు అక్కడ తిన్నవారెవరైనా. ఆ దేశం బియ్యంతో చేసే సుషీ అనే వంటకా నికి పేరెన్నికగన్నది. ఇక ఆ పదార్థానికి ప్రసిద్ధి పొందింది ఈ రెస్టారెంట్. అమెరికా అధ్యక్ష పదవిలో ఉ న్నప్పుడు జపాన్‌ని సందర్శిం చిన బరాక్ ఒబామా కూడా ఇక్కడి సుషీలను రుచి చూసి మెచ్చుకున్నా రట. ఇప్పటికీ ఇక్కడ కస్టమర్లు ఎక్కువగా సెలెబ్రిటీలే. ఇక, ఈ రెస్టారెంట్ గురించి 'జిరో డ్రీమ్స్ ఆఫ్ సుషి' పేరిట డాక్యుమెంటరీని కూడా తీశారు. మనమూ అక్కడి సుషీలను రుచి చూడాలనుకుంటే కనీసం రెండు నెలల ముందు వాళ్లకి చెప్పాలట. ఆ రుచి కోసం 43 ఏండ్లు: రెస్టారెంట్‌ను ముందు బుక్ చేసుకోవడం, పోనీ రెస్టారెంట్‌కి వెళ్లాక వంటకాల తయారీ కోసం కాస్త వెయిట్ చేయడం తెలిసిందే. కానీ జపాన్‌లో దొరికే ఒక ప్రత్యేక వంటకం రుచి చూడాలంటే ఏకంగా 43 సంవత్సరాలు ఎదురు చూడాలి. జపాన్ దేశంలోని హ్యోగో ప్రాంతంలోని అసాహియా వంటశాలలో దొరికే 'ఫ్రోజెన్ కొబె బీఫ్ క్రొకొటెస్' గురించిన సంగతి ఇది. ఇందుకోసం అక్కడ మాత్రమే పెరిగే పశువులు, దుంపలు, ఉల్లిగడ్డలు వాడతారు. పశువుల వయసు కూడా దీని తయారీలో ప్రత్యేక పాత్ర పోషిస్తుంది. కాబట్టి రోజుకు ఒక లెక్క ప్రకారం మాత్రమే వీటిని వండగలరట. ఆ కారణంగానే వీటిని ముందుగా బుక్ చేసుకున్న వారి సంఖ్య వేలలో ఉంది.

## మున్సిపల్ ఉద్యోగి కుటుంబాన్ని పరామర్శించిన తక్కళ్లపల్లి రాజేశ్వరరావు..

జమ్మికుంట 31: శనివారం రోజున జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల ఆబాది జమ్మికుంటలో ఇటీవల గుండెపోటుతో మరణించిన మున్సిపల్ ఉద్యోగి పులాల కుమార్, కుటుంబ సభ్యులను పరామర్శించిన జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర రావు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమార్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుమార్ చనిపోవటం చాలా బాధాకరం అని తెలిపారు. వీరితో పాటు మాజీ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బోగం వెంకటేష్, మరియు గ్రామస్తులు తదితరులు ఉన్నారు..



## సీనియర్ జర్నలిస్టు వీరస్వామికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### నాలుగు దశాబ్దాలుగా పాత్రికేయ వృత్తిలో ప్రజలకు సేవలు అందించిన ఆత్మీయుడు వీరాస్వామి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బిఆర్ఎస్ నేతలు



నర్సంపేట మే 31:దుగ్గొండి మండలం సీనియర్ జర్నలిస్ట్ గా నాలుగు దశబ్దాలుగా పనిచేసి ప్రజలకు సేవలందించిన బైగాని వీరాస్వామి అన్నారోగ్యంతో మృతి చెందడంతో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు లెక్కల విద్యాసాగర్ రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్తో పాటు మండల నాయకులు పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజేశ్వరరావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, మాజీ ఎంపీపీ కాట్లభద్రయ్య,మాజీ వైస్ ఎంపీపీ జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మండల పార్టీ నాయకులు క్లస్టర్ బాధ్యులు , గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన నాగబాబు




నిర్మాతగా తన కుమార్తె నిహారిక కొణిదెల తొలి ప్రయత్నంలోనే ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోవడంపై నటుడు, నిర్మాత నాగబాబు ఆనందం వ్యక్తం చేశారు. నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రానికి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో రెండు పురస్కారాలు దక్కడం పట్ల ఆయన హర్షం ప్రకటిస్తూ ట్విట్టర్‌లో ఓ పోస్ట్ చేశారు.ప్రజాకవి గద్దర్ పేరిట తెలంగాణ ప్రభుత్వం ఫిల్మ్ అవార్డులు ఏర్పాటు చేసి, ఆయన గౌరవాన్ని మరింత పెంచిందని నాగబాబు తన పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల అభ్యున్నతి వంటి అంశాలపై ఉత్తమ చిత్రంగా అవార్డు లభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అలాగే, ఈ చిత్ర దర్శకుడు యదు వంశీకి ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా అవార్డు రావడం అతని ప్రతిభకు దక్కిన ప్రోత్సాహమని అభిప్రాయపడ్డారు. తాను తొలిసారిగా నిర్మించిన 'రుద్రవీణ' చిత్రానికి జాతీయ సమైక్యతపై ఉత్తమ చిత్రంగా నర్గీస్ దత్ అవార్డు లభించిందని, ఇప్పుడు అదే తరహాలో తన కుమార్తె నిర్మించిన తొలి చిత్రానికీ అలాంటి గౌరవం దక్కడం యాదృచ్ఛికమని, సంతోషకరమైన సంఘటన అని నాగబాబు అన్నారు. ఈ సందర్భంగా నిర్మాత నిహారిక, దర్శకుడు యదు వంశీతో పాటు చిత్ర యూనిట్‌లోని నటీనటులు, సాంకేతిక నిపుణులకు ఆయన పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు.

## దండోరాతో నటిగా గాయని అదితి భావరాజు ఎంట్రీ



'దండోరా' చిత్రంతో ప్రముఖ టాలీవుడ్ గాయని అదితి భావరాజు నటిగా ఎంట్రీ ఇవ్వడోతుంది. 'కలర్‌ఫోటో'తో ప్రశంసలు పొంది, ఆ తర్వాత 'బెదురులంక 2012' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన డైనమిక్ ప్రొడ్యూసర్ రవీంద్ర బెనర్జీ ముప్పనేని తమ లౌక్య ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'దండోరా'. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'దండోరా'లో బలమైన ప్రేమ కథాంశంతో పాటు- సమాజంలో కొనసాగుతున్న కఠినమైన వాస్తవాలు, సామాజిక దుష్ప్రవర్తనలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమాలో సింగర్ అదితి భావరాజు నటిగా వెండితెరపై ఎంట్రీ- ఇవ్వబోతుంది. ఎన్నో చార్ట్‌బస్టర్ పాటలు ఆలపించిన ఈ గాయని.. దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటించబోతుంది. ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పలు కీలక షెడ్యూల్స్ పూర్తి అయ్యాయి. ఇటీ-వల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ బీట్ టీ-జర్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే రోజుల్లో సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలియజేస్తామని మేకర్స్ వెల్లడించారు. ఈ సినిమాకు మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రాఫర్‌గా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, క్రాంతి ప్రియం ఆర్ట్ డైరెక్టర్‌గా, రేఖా బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎడ్వర్డ్ స్టీవెన్‌సన్ పెరెజి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కొండారు వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బియాండ్ మీడియా నుంచి నాయుడు సురేంద్ర కుమార్, ఫణి కందుకూరి మీడియా మేనేజ్‌మెంట్, పీఆర్ వర్క్‌ను పర్యవేక్షిస్తుండగా, టికెట్ ఫ్యాక్టరీ మార్కెటింగ్ వ్యవహారాలను చూసుకుంటుంది.

## శేఖర్ కమ్ముల 25 ఏళ్ల ప్రస్థానం.. చిరంజీవి సమక్షంలో పాతికేళ్ల పండుగ



అందమైన ప్రేమ కథలని చాలా హృద్యంగా చూపిస్తారు శేఖర్ కమ్ముల .. ఆయన తీసిన సినిమాలని ఎన్నిసార్లు చూసిన బోర్ అనే ఫీలింగ్ కలుగదు. ఆనంద్, గోదావరి, హ్యాపీ డేస్, లీడర్, ఫిదా, లవ్ స్టోరీ వంటి సినిమాలు ప్రేక్షకులకి ఎలాంటి వినోదం పంచాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తన సినిమాలలో ఏదో ఒక సందేశం మనం చూస్తూ ఉంటాం. సమాజంపై చెడు ప్రభావం కనిపించకుండా ఆయన చిత్రాలు తెరకెక్కిస్తారు. రాజీపడని ధోరణి వల్లే ప్రతి విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటూ అవుట్ ఫుట్ నూటికి నూరు శాతం సంతృప్తిగా అనిపిస్తే తప్ప తర్వాతి దశకు వెళ్లరు.ఆనంద్ తో మొదలైన ఆయన సినీ ప్రస్థానం 25 ఏళ్లు పూర్తి చేసుకుంది. తన పాతికేళ్ల సినీ ఉత్సవాన్ని తనను ఇక్కడ దాకా వచ్చేలా చేసిన మెగాస్టార్ చిరంజీవి ఆధ్వర్యంలో జరుపుకోవాలని కోరుకున్నాడు శేఖర్ కమ్ముల. ఈ క్రమంలోనే చిరు సమక్షంలోనే శేఖర్ కమ్ముల పాతికేళ్ల సినీ పండుగ జరగడం విశేషం. ఈ క్రమంలో శేఖర్ కమ్ముల తన సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ఇందులో చిరంజీవి పై ఉన్న అభిమానం ఎలాంటిదో చూపించాడు. టీనేజ్ లో చిరంజీవి గారిని ఒకసారి దగ్గరగా చూశాను.. ఈయనతో సినిమా తీయాలి అనే ఫీలింగ్ ఉండేది.. ఆ ఫీలింగ్ తోనే ఇండస్ట్రీకి వచ్చా.. ఐతే పాతికేళ్ల ఉత్సవాన్ని సెలబ్రేట్ చేద్దామని మా టీం అంటే నాకు గుర్తొచ్చింది చిరంజీవి గారే. కొన్ని జనరేషన్స్ ఇన్ స్పైర్ చేసిన పర్సనాలిటీ ఆయన. ఛేజ్ యువర్ డ్రీమ్స్, సక్సెస్ ఫాలో అనే నమ్మకం ఇచ్చింది చిరంజీవి గారే. అందుకే పాతికేళ్ల జర్నీ సెలబ్రేషన్ ఆయన ప్రజన్స్ లో జరుపుకోవాలని అనిపించింది.. థాంక్ యు సార్ అంటూ రాసుకొచ్చారు శేఖర్ కమ్ముల. మెగా అభిమానం చూసి ఆడియన్స్ అంతా సర్ ప్రైజ్ అవుతున్నారు. ప్రస్తుతం శేఖర్ కమ్ముల ధనుష్ తో కుబేర అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో కింగ్ నాగార్జున కూడా ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తు న్నారు. ఈ చిత్రం మంచి హిట్ కావడం ఖాయం అంటున్నారు.

# సినిమా

## గద్దర్ అవార్డులు ఇవ్వడం శుభసూచకం



ఆర్.నారాయణ మూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేయాలని చూశారంటూ మంత్రి కందుల దుర్గేశ్ చేసిన వ్యాఖ్యలు తప్పు అన్నారు. శనివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. 'పవన్ కల్యాణ్ మీద ఎవరు కుట్ర చేస్తారు. వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేస్తున్నారనేది అబద్ధం. పవన్ కల్యాణ్ ఆఫీసు నుంచి అలాంటి ప్రకటన వస్తుందని అనుకోలేదు. అది కరెక్ట్ కాదు. పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ చేస్తేనే ఇండస్ట్రీకి మేలు జరుగుతుంది. అప్పుడు నిర్మాతలకు కూడా మంచి జరుగుతుంది. దాని కోసం థియేటర్ల బంద్ అంశం వచ్చింది. అంతే గానీ పవన్ కల్యాణ్ మీద కుట్రతో కాదు. పవన్ కల్యాణ్ ఇండస్ట్రీ సమస్యలపై మాట్లాడేందుకు అందరినీ పిలిస్తే ఆయనకు మరింత గౌరవం పెరిగేది. ఇప్పుడు సింగిల్ థియేటర్ల మనుగడ కష్టం అయిపోయింది. నేను కూడా పర్సెంటేజీ విధానమే కోరుకుంటా. చాలా మందికి ఇదే విషయం చెప్పాను. పర్సెంటేజీపై ఇప్పుడు ఓ సమాధానం దొరకుతున్న -టైమ్ లో.. వీరమల్లు సినిమాకు లింక్ పెట్టడం సమంజసం కాదు. అలా చేస్తే సమస్యలు పక్కదారి పడుతాయి. సింగిల్ స్క్రీన్ల విషయంలో అందరం ఆలోచించాలి. అవి లేకపోతే సినిమాకు మనుగడ లేదు. ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేలా చర్యలుండాలి. పర్సెంటేజీని బతికించి ఇండస్ట్రీని బతికించాలి. ఎన్టీఆర్ తర్వాత సినిమా ఇండస్ట్రీ నుంచి వెళ్లి సక్సెస్ అయింది పవన్ కల్యాణ్ మాత్రమే. అతనికి చంద్రబాబు నాయుడు డిప్యూటీ- సీఎం పదవి ఇవ్వడం చాలా సంతోషకరం. ఆయన పర్సెంటేజీ విధానాన్ని అమలు చేసేలా కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను. ఇన్నేళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరు మీద ఇవ్వడం సంతోషం. అందుకే రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు. ఏపీ ప్రభుత్వం కూడా నంది అవార్డులు ఇవ్వాలి. ప్రస్తుతం సినిమా ఖర్చులు కూడా భారీగా పెరుగుతున్నాయి. ప్రేక్షకులకు చవకగా దొరికే సినిమా ఇప్పుడు ఖరీదు అయిపోయింది. దాని వల్ల కూడా ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదు. ఈ ఖర్చులను మనమే తగ్గించాలి. అందుకు అందరం చర్యలు తీసుకోవాలి. పర్సెంటేజీ విధానం తీసుకురావడం వల్ల నిర్మాత, థియేటర్లకు లాభమే. కానీ ప్రేక్షకులను దూరం చేసుకోవడాన్ని కంట్రోల్ చేయాలని నారాయణ మూర్తి అన్నారు.

## శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అంటూ వార్తలు



అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత స్టార్ హీరోలతో పలు సినిమాలు చేసి మెప్పించింది. అయితే కొంత కాలంగా శ్రీలీలకి పెద్ద హిట్ అనేది లేదు. టాలీవుడ్‌లో అవకాశాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో బాలీవుడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటుంది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల ఒక సినిమా చేస్తున్నట్టు- సమాచారం. మరోవైపు ఆయనతో కలిసి ముంబై రోడ్లపై చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య ప్రేమ నడుస్తుందనే ప్రచారం ఉంది. ఓ ఫ్యామిలీ ఫంక్షన్లో అయితే శ్రీలీల అండ్ ఫ్యామిలీ.. కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీతో కలిసి సందడి చేయడం కూడా అనేక అనుమానాలు కలిగించింది. ఇక తాజాగా శ్రీలీలకి సంబంధించిన కొన్ని పిక్స్ ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఇందులో తన చెంపల మీద పసుపు పూసి కొందరు ఆశీర్వదిస్తున్నట్లు- కనిపిస్తుంది. ఈరోజు నాకు బిగ్ డే అంటూనే పూర్తి వివరాలు కమింగ్ సూన్ అంటూ హిట్ ఇవ్వడంతో శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అయిందంటూ కొందరు చెప్పుకొస్తున్నారు. అయితే ఇది వాణిజ్య ప్రకటనకి సంబంధించినది అయి ఉండొచ్చు, లేదంటే శ్రీలీల ఇంట జరిగిన ఏదైన వేడుకకి సంబంధించిన పిక్స్ అయి ఉండొచ్చు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. శ్రీలీల ఇంట ఏ వేడుక చేసిన చాలా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. వచ్చే నెలలో ఆమె పుట్టిన రోజు ఉండడంతో ఇలా సంప్రదాయబద్ధంగా జరిపి ఉంటారని ముచ్చటించుకుంటున్నారు.

## రీ రిలీజ్‌లోనూ ఖలేజా చూపిన మూవీ

మహేశ్ బాబు రీ రిలీజ్ ట్రెండ్ లో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఆయన నటించిన ఖలేజా మూవీ మే 30న రీ రిఈజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా గ్రాస్ తో వసూళ్లు సాధించింది. రీ రిలీజ్ లో రూ.5 కోట్లకు మించి వసూళ్లు చేసిన నాలుగో సినిమాగా నిలిచింది.

గబ్బర్ సింగ్, మురారి, బిజినెస్ సినిమాలు ఇప్పటికే ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించాయి. ఇప్పుడు ఆ లిస్టులో ఖలేజా సినిమా కూడా చేరిపోయింది. అయితే గబ్బర్ సింగ్ సినిమానే డే1 కలెక్షన్లలో టాప్ లో కొనసాగుతోంది. ఆ తర్వాత మూడు సినిమాలు మహేశ్ వే కావడం విశేషం. ఖలేజా సినిమా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వచ్చింది. ఓ ఊరి సమస్యను తీర్చేందుకు మహేశ్ ఎలా వెళ్లాడు.. ఏం చేశాడు అనేది నమ్మకాలకు లింక్ పెడుతూ త్రివిక్రమ్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో అనుష్క శెట్టి హీరోయిన్ గా చేసింది. ఈ సినిమాకు కల్ట్ ఫ్యాన్ బేస్ ఉంది. అప్పట్లో కలెక్షన్ల పరంగా అనుకున్నంత సాధించలేకపోయినా.. ఇప్పుడు మాత్రం మంచి కలెక్షన్లు వసూలు చేసింది.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.